# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం I, జనవరి 2025 16 పేజీలు


## లోయర్ మానేరు డ్యాం నుంచి నీటి విడుదల

### కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: యాసంగి సీజన్‌కు లోయర్ మానేరు జలాశయం నుంచి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగు నీటిని కలెక్టర్ పమేలా సత్పతి, మంగళవారం విడుదల చేశారు.

# సరికొత్త ఆశలతో..2025

## నూతన సంవత్సరంలోకి




### 2024కి వీడ్కోలు... 2025కు ఘన స్వాగతం

#### అర్ధరాత్రి కేకులు కట్ చేసి వేడుకలను జరుపుకున్న యువత

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి చిందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన బెస్టు ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్‌లు, బార్‌లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి.

2 లో..

## ట్రేడింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య



వీణవంక, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి రిషివర్ధన్ (23) అనే యువకుడు ఆన్ లైన్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్లో మోసపోయి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తోట తిరుపతి కథనం మేరకు.. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి ఉమ, సృజన్ దంపతులకు ఇద్దరు కుమారులు.

2లో...

## కల్తీతో కష్టాల పాలు



సిరిసిల్ల, ప్రభాతవార్త: ఒక రైతు పాల డైరీఫాం పెట్టి పాలు విక్రయించిన ఎప్పటికీ కోటీశ్వరుడు కాడు. రైతుకు ఖర్చులు పోను సంపాదన అంతంత మాత్రమే అలాంటిది పాల సెంటర్లు పెట్టి కల్తి పాలు అమ్మి తక్కువ టైంలోనే ఆస్తులు,ఇండ్లు కూడాపెడుతున్నారు. ఆరోగ్యంగా ఉండడానికి వైద్యుడు చెప్తే రోజు గ్లాసెడు పాలు తాగడానికి కొందరు భయపడుతున్నారు. తాగాలా,వద్దా అని మరికొందరు ఆలోచిస్తున్నారు. డబ్బులు ఎక్కువైనా మంచి పాలతో టీ పేట్టమని టీ షాప్ వారిని కొందరు కోరుతున్నారు. ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందంటే కారణం కల్తీ పాలు కాసులకు కక్కుర్తితో కొందరు వ్యాపారం పా"పాలు"తో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు.

2 లో..



2 లో..

## పెద్దపల్లి - కునారం రైల్వే బ్రిడ్జి సిద్ధం చేయాలి

### పెద్దపల్లి - కునారం ఆర్ఓబి పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రాబోయే సమ్మర్ సీజన్ లోపు పెద్దపల్లి-కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ ఒకవైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి-కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50లక్షల వ్యయంతో పెద్దపలి -కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జీ ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.

# లోయర్ మానేరు డ్యాం నుంచి నీటి విడుదల





మొదటి పేజి తురువాయి..

అనంతరం స్విచ్ ఆన్ చేసి కెనాల్ కు నీటిని దిగువకు విడుదల చేశారు. ఆయకట్టు విస్తీర్ణం, జలాశయం సామర్థం, విడుదల చేస్తున్న నీటి కెపాసిటీ గురించి నీటిపారుదల శాఖ ఎస్ఈ పెద్ది రమేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల కొనసాగించాలన్నారు. యాసంగి సీజన్ కు గాను మొత్తం 44.480 టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎస్ఈ రమేష్ తెలిపారు. మొత్తం 6 లక్షలా 97 వేలా 708 ఎకరాలకు వచ్చే మార్చి 31 వరకు నీటి విడుదలను కొనసాగిస్తామని తెలిపారు. జోన్ 1, జోన్ 2 పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలను కొనసాగిస్తామన్నారు. రోజుకు 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని తెలిపారు. 11 టీఎంసీల నీటిని మధ్య మానేరు ద్వారా, ఐదు టీఎంసీల నీటిని ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా సేకరించి విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం లోయర్ మానేరు జలాశయంలో 22.870 టిఎంసిల నీటి నిలువ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ నాగభూషన్ రావు, డిఈ శ్రీనివాస్, ఏఏఈలు వంశీధర్, దీపిక, సంజన, కిరణ్ పాల్గొన్నారు.

# కల్తీతో కష్టాల పాలు

మొదటి పేజి తురువాయి..

ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పరిగణించే పాల విషయంలో ఊహించని నిజాలు తెలిసి ఆందోళన చెందుతున్నారు. మన దేశ సర్వోన్నత న్యాయస్థాము పాలను కల్తీ చేసే వారికి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆదేశించారు.కక్కుర్తి ఆశపడి అప్పుడప్పుడు కొందరు కృత్రిమంగా పాలను తయారు చేస్తూ పట్టుబడి శిక్షను అనుభవిస్తున్నారు. కల్తీ చేసే అక్రమార్కులకు పూర్తిగా అడ్డుకట్ట పడడం లేదు.మనకు తెలియకుండానే కల్తీ పాలతో మన శరీరంలోకి రసాయనాలు వెళ్తున్నాయని లేనిపోని అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి.కల్తీ పాలపై సరైన పర్యవేక్షణ ఉండడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి సగటు మనిషికి రోజుకు పాలు 180 మిల్లీలీటర్ల పాలు అవసరం. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో 33 లక్షల జనాభాకు దాదాపు 5 లక్షలకు పైగా లీటర్ల పాలు అవసరం. వ్యాపారాలు, శుభకార్యాలకు లెక్కేసిన దాదాపు 6.5 లక్షల లీటర్ల డిమాండ్ ఉంటుంది.కానీ జిల్లాలో ఉన్న సుమారు 8 లక్షల పాడి గేదెల ద్వారా 2.80 నుంచి 3 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజీ పాల ద్వారా కొంత ప్రజల అవసరాలు తీరుతుండగా... మిగతా పాలు ఎక్కడి నుంచి వస్తున్నాయన్న దానిపై పలు అనుమానాలు ఉన్నాయి. ఎదుటివారి అవకాశాన్ని అక్రమంగా సంపాదప్రతి ఇంట కుటుంబం కోసం అవసరమైన పాల కోసం ప్రజలు లీటర్ కు రూ.70 నుంచి 100 వరకు ఖర్చు పెట్టడానికి వెనకాడడం లేదు. ఈ అవకాశాన్ని ఆసరా చేసుకొని సిరిసిల్ల జిల్లాలో కొందరు కల్తీ పా"పాల"కు పాల్పడుతున్నారు. దొడ్డి దారిన 10 లీటర్లను 20 లీటర్లుగా మార్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కొవ్వులేని పాలల్లో ల్యాక్టోజ్, ప్రోటీన్, మినరల్స్ అనే పదార్థాలు ఉంటాయి. పాలల్లో వీటిని పెంచేందుకు కల్తీ చేస్తారు. చిక్కదనంతోపాటు రంగు ఎక్కువ కాలం నిల్వ కోసం వివిధ రసాయనాల్ని వాడుతున్నారు. రోజులో 10 లీటర్ల కల్తీ పాలు అమ్మిన వెయ్యి రూపాయల వరకు సంపాదించొచ్చనే ఉద్దేశంతో కొందరు అక్రమార్కులు ఇలాంటి కల్తీలకు పాల్పడుతున్నారు.సిరిసిల్ల జిల్లాలో తనిఖీలు లేవుపాలను రైతులు నేరుగా ఇళ్లకు తిరుగుతూ విక్రయించడంతో పాటు ప్యాకేజుడు పాలను అందులో మిక్స్ చేసి నాణ్యమైన బర్రె పాలలాగా విక్రయిస్తున్నారు. వినియోగదారుడుని మోసం చేస్తున్నారు కొందరు.వీరితో పాటు కొందరు సిరిసిల్ల పట్టణంలో కూడళ్లలో కూర్చొని అమ్ముతున్నారు.కానీ వీటిపై తనిఖీలు లేకపోవడంతో ఏవి నాణ్యమైన పాలని తెలుసుకోవడం జనానికి ఇబ్బందిగా మారింది.సిరిసిల్ల పట్టణంలో ఒక రాజకీయ నాయకుడు గతంలో పాల సెంటర్ నుండి అక్రమంగా పాలను తీసుకువచ్చి సిరిసిల్లలో విక్రయించేవాడు.ఆ భాగోతం వెలుగులోకి రావడంతో పాల దందాను వేరే పంతాలోకి మార్చాడు.అధిక రాబడి రావడంతో ఇంట్లోనే కూలింగ్ పాయింట్ అమర్చి పక్క జిల్లా నుండి రాత్రిపూట ఆటోలో పాలు తీసుకువచ్చి ఇంట్లో స్టాక్ పాయింట్లలో నిల్వ చేస్తున్నాడు. పాల దందాలో అధిక డబ్బులు సంపాదించడానికి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కల్తీ పాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదేవిధంగా సిరిసిల్ల పట్టణంలో గోపాల్ నగర్ లో పాలు విక్రయించే అతను గతంలో విద్యానగర్లో పాలు విక్రయించే వాడు అప్పుడు కల్తీలకు పాల్పడితే కేసులు నమోదు అయినట్టు సమాచారం. అతను ఆ పాల దందాను వీడక మళ్ళీ ఇచ్చట నెలకొల్పి కొంచెం ఆవుపాలు కొంచెం బర్రె పాలు అందులో కెమికల్స్ మిక్స్ చేసి ప్రజలకు విక్రయిస్తూనాడు. ఇతని వద్ద 24గంటలు పాలు పగలకుండా కెమికల్స్ కలుపుతున్నట్టు సమాచారం. ఒరిజినల్ పాలు అయితే మధ్యాహ్నం వరకే విరిగిపోతాయి.అలాంటిది ఇతని వద్ద ఎప్పుడు పాలు తీసుకు పోయిన పాలు విరిగినట్టు కనిపించదు. ఒక రైతు పాల డైరీ ఫాం పెట్టి పాలు విక్రయించిన ఎప్పటికీ కోటీశ్వరుడు కాడు.అలాంటిది పాల సెంటర్లు పెట్టి, అందులో పని చేసే వారికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకే వేల రూపాయలు జీతంగా ఇస్తూ కల్తి పాలు అమ్మి తక్కువ టైంలోనే ఆస్తులు,ఇండ్లు కడుతున్నారు. కల్తీ వ్యాపారులను కట్టడి చేయాల్సిన జిల్లా అధికారి ఎక్కడ వీరి కల్తీవ్యాపారాలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందో..! ప్రజారోగ్యం ఎప్పుడు బాగుపడుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పెద్దపల్లి - కునారం రైల్వే బ్రిడ్జి సిద్ధం చేయాలి

మొదటి పేజి తురువాయి..






మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి-కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50లక్షల వ్యయంతో పెద్దపల్లి-కునారం రైల్వే ఓవర్ బ్రిఙ్జ ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి-కునారం ఆర్ఓబి బ్రిడ్జీ నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూసేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్అండ్‌బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు వేగవంతం చేయాలని, వచ్చే స్మర్ సీజన్ లోపు కనీసం ఒక వైపు ఆర్ఓబి పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జీకి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్అండ్‌బి భావ్‌సింగ్, తహశీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ట్రేడింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య

మొదటి పేజి తురువాయి..



పెద్ద కుమారుడు రిషివర్ధన్ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. రిషివర్ధన్ ఆన్ లైన్ ట్రేడింగ్ స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టగా దానిలో లాస్ వచ్చిందని కంపెనీ వారు ఇంకా డబ్బులు పెట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయానని గ్రహించాడు. దీంతో ఆ యువకుడు తల్లిదండ్రులకు తెలిస్తే కోపం చేస్తారని సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి సృజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సరికొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి ..

మొదటి పేజి తురువాయి..

గాయాలు మిగిల్చి మరి కొన్ని గాయాలు రగిల్చి చిన్ని గుండెల్లో కొన్ని ఆనంద క్షణాలను పంచి.. మరికొన్ని కన్నీళ్లను తెప్పించి 2024 వెళ్ళిపోయింది.. కండ్లు మూసి తెరిచే లోగానే మరో ఏడాది కరిగిపోయింది. రైతుల కష్టాలు, మానవత్వం మంటగలిపిన సంఘటనలు, వెళ్లొస్తామంటూ.. తిరిగిరాని లోకాలకు పంపించిన ప్రమాదాలు, సెల్‌ఫోన్‌తో సిల్లి సంబందాలు, సామాన్యుడి జేబుకు చిల్లులు పెట్టిన ధరలు, ధర్నాలు, రాస్తారోకోలు, హత్యలు, అత్యాచారాలు, ప్రేమ వేధింపులు, ర్యాగింగ్‌లు తదితర వాటి మధ్య సెలవంటూ వెళ్లిపోతున్న 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ...2025 అయినా రక్తసిక్తం లేకుండా మనిషి మనిషిగా బతికే ఆనందాలు తీసుకువస్తుందని కొత్త ఊహలు, కొత్త కోరికలు, కొంగొత్త ఆలోచనలు, మరిన్ని ఆశలతో నూతన సంవత్సరం మానావాళికి శుభాన్ని కలిగిస్తుందని ఆశిస్తూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ.. నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే యువతి, యువకులు కేకులను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బైక్‌లపై తిరుగుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండ కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసులు గట్టి బంబోబస్తును ఏర్పాటు చేశారు.

## నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పట్టుకున్న పోలీసులు

**- ఐదుగురు నిందితుల అరెస్ట్...పరారీలో ఒకరు**

**- వివిధ రకాల నకిలీ డాక్యుమెంట్లు, స్టాంప్ లు,సెల్ ఫోన్లు,డాక్యుమెంట్లు తయారీ చేసే సామగ్రి స్వాధీనం...- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** నకిలీ సర్టిపికేట్లను తయారీ చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నకిలీ సర్టిపికేట్లు, స్టాంప్‌లు తదితర వాటిని తయారు చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేయగా మరోకరు పరారీలో ఉన్నారని తెలిపారు. సిరిసిల్ల పట్టణం గాందీనగర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ సిరిపురం చంద్రమైళి(61) సాయినగర్‌కు చెందిన ప్రింటింగ్ వర్క్ చేస్తున్న పోలు ప్రకాష్ (55) శివనగర్‌కు చెందిన డాక్యుమెంట్ రైటర్ బొడ్డు శివాజీ (43) చందుర్తి మండలం అనంతపల్లికి చెందిన చిలుక బాబు (45) న్యాయవాది బిట్ల విష్ణులను అరెస్ట్ చేయగా మరోకరు శిలం రాజేష పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇటీవల కాలంలో నకిలీ ష్యూరిటీ సర్టిఫికెట్ పెట్టుకొని రిమాండ్ అయిన కేసులో బెయిల్ వచ్చేలా చేయగా దానిపై విచారణ చేయగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీనగర్ కి చెందిన సిరిపురం చంద్రమోళి రిటైర్డ్ టీచర్ కొన్ని నకిలీ స్టాంపుల తహసీల్దార్ బోయినపల్లి, సివిల్ అసిస్టెంట్ సర్జన్,గ్రామ పంచాయతీ సెక్రటరీ పేరుతో ,కొంత మంది విఐపిల ) పేరుతో ప్రభుత్వ ఆఫీసుల నుండి జారీ చేసే సర్టిఫికెట్లు,కోర్టులో బెయిల్ కొరకు సూరిటీగా ఇచ్చే ప్రాపర్టీ వాల్యూయేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఆఫీసుల నుండి ఇచ్చే వయసు దృవీకరణ సర్టిఫికెట్లు, ప్రభుత్వ స్కూళ్లలో నుండి ఇచ్చే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు,ఆసుపత్రుల నుండే ఇచ్చే వివిద మెడికల్ సర్టిఫికెట్లు,కల్యాణ లక్ష్మీ పొందడానికి నకిలీ అర్హత పత్రాలు, విఐపి లు ఇచ్చే లెటర్ ప్యాడ్ లు,అర్హత లేని వారికి మరియు సంబంధిత పత్రాలను సమర్పించలేని వారికి పై ఆఫీసులలో నుండి సర్టిఫికెట్లు పొందలేని వారికి నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి వాటిని సంబదిత ప్రభుత్వ ఆఫీసులలో సమర్పించి ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నారని సమాచారం అందగానే చంద్రమైళి ని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. విచారణలో ప్రకాష్, శివాజీ,రాజేష్ సహకరిస్తున్నారని,చందుర్తి మండలం,ఆనంతపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ వీరి వద్ద నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది లబ్ధి పొందారని,విష్ణు అనే వ్యక్తి వీరి వద్ద నకిలీ వాల్యువేషన్ సర్టిఫికెట్ తీసుకొని ఇతరులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి కేసుపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పై నిందుతులలో ఐదుగురిని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని ఒకరు పరారీలో ఉన్నారని వివరించారు. నిందితుల నుంచి స్టాంపులు, నకిలీ డాక్యుమెంట్‌లు, కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాలు, సెల్‌పోన్‌లు, స్టాంప్‌లు తయారు చేసే మిషనరీ తదితర వాటిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ముఠా అరెస్ట్‌లో టాస్క్‌పోర్స్, పోలీసులు ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ సిఐ కృష్ణ, టాస్క్‌పోర్స్ సిఐ సదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు కట్టు మల్టీ లెవల్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

- మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఈజీ మనీపై ఆశ వద్దు
- అనుమానం ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈజీ మనీపై ఆశ వద్దు.... అనుమానం ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వేములవాడ పట్టణ పరిధిలోని షాభాష్ పల్లి ఆర్ఆర్ కాలనీ కి చెందినటువంటి పండుగ నరేష్ కుమార్ అనునతడు నాంపల్లి కి చెందిన రేగుల బలరాం మాయమాటలు నమ్మి ఎస్ఎస్ఎకో మోటార్స్ మేనేజ్‌మెంట్ వారు ప్రవేశపెట్టి నటువంటి గొలుసు కట్టు పద్ధతి ద్వారా ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి 21,000 రూపాయలు కట్టి ఈ స్కీమ్ లో జాయిన్ అయ్యాడు. కానీ మరలా అతడు మరో ముగ్గురిని ఈ స్కీములో జాయిన్ చేస్తేనే అతనికి ఎలక్ట్రిక్ బైక్ ఇస్తారని చెప్పడంతో అతడు మిగతా ముగ్గురిని జాయిన్ చేయించలేక తన డబ్బులు తిరిగి పొందలేక మోసపోయాడు. అతని ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ వారు రేగుల బలరాం, ఎస్ఎస్ఎకో మోటార్స్



యాజమాన్యంపై కేసు నమోదు చేసి మంగళవారం రేగుల బలరాంను రిమాండ్ కి పంపిం చడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా చేసే చట్ట వ్యతిరేకించి నటువంటి గొలుసు కట్టు స్కీమ్స్ నిషేధించడం జరిగిందని, ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేకమైనా కార్యక్రమాలకు పాల్పడితే కేసులు పెట్టడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా ఎస్ఎస్ఎకో మోటార్స్ యాజమాన్యం ద్వారా మోసపోయిన ఉంటే పోలీస్ వారిని సంప్రదించగలరని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

## కట్టుకున్న భార్యను కడతేర్చిన కసాయి భర్త భార్యను గొంతు నిలిమి చంపిన భర్త

**మంథనిరూరల్ ప్రభాతవార్త :**

కట్టుకున్న భార్యను కడతీర్చిన విషాద ఘటన మంథని మండలంలోని గోపాల్పూర్ శివారులో మంగళవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంథని మండలంలోని గుంజపాడు గ్రామానికి చెందిన బొల్లి ఓదెలు (35) ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజేశం కూతురు సంధ్యను గత ఎనిమిదేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు జీవన ఉపాధి కోసం ఓదెలు మంథని మండలం గోపాల్పూర్ శివారులో సబ్ స్టేషన్ దగ్గర చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకొని ఒక ఇంట్లో అద్దెకుంటూ జీవిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో గొడవలు జరగగా ఆవేశంతో ఓదెలు భార్య సంధ్యను గొంతు నులిమి హత్య చేశాడని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న మంథని సిఐ రాజు, ఎస్సై రమేష్, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఐదుగురి పై కేసులు నమోదు

**ధర్మపురి ప్రభాతవార్త:**

ధర్మపురిలోని స్థానిక అంబేద్కర్ వద్ద పోలీసులు మంగళవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. కాదా మద్యం సేవించి వాహనాల నడిపిన ఐదుగురుపై కేసులు నమోదు చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలం లోని వెంగళాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి పై కులం పేరుతో దుషించాడని ఫిర్యాదు చేయటంతో ఎస్సి ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా జగిత్యాల డిస్పి రఘుచందర్ వెంగళపూర్ గ్రామానికి వచ్చి దూషించినట్లు తెలిపిన ప్రదేశాన్ని మంగళవారం పరిశీలించి సాక్షులను విచారించారు. గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, సిబ్బంది వెంట అన్నారు

## ఉత్సాహభరితంగా రంగవల్లి పోటీలు

**దమ్మపేట ,ఏజెన్సీ, డిసెంబర్ 31 ప్రభాత వార్త :**

స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా రంగవల్లి పోటీలను నిర్వహించారు. రంగవల్లి పోటీలలో విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని మానస, ద్వితీయ బహుమతిని డి. ప్రశాంతిలు గెలుపొందారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ వాహన తనిఖీలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎస్ఐ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ధర్మపురి సిఐ ఏ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలగకుండా పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కరాటేతో ఆత్మరక్షణతోపాటు క్రమశిక్షణ

**- సింగరేణి ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



కరాటేలో శిక్షణతో ఆత్మరక్షణతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024-25 కుంగ్ ఫూ కరాటే పోటీలు బెల్లంపల్లిలో ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆర్గనైజర్ పిన్నింటి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ పోటీలలో గోదావరిఖనితోపాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి హుయాన్ చుంగ్ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారు. కె.నిహారిక, డి.కార్తికేయ, కె.సాయి కౌశిక్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. ఎండి.గౌస్ సిల్వర్ మెడల్, డి.సంజీవ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. మంగళవారం ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ విద్యార్థులను అభినందించి మెడల్స్, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్లు ఎం.రాజేశం, కె.రాములు, విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను జీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఆరెల్లి పోశం, ప్రభుదాస్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

**-5000ల రూపాయల జరిమాన**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోనికి శేకల్ల గ్రామానికి చెందిన మైదం శంకరయ్య అదే గ్రామానికి చెందిన ఒడ్నాల పోచమల్లు కు మద్యం సేవిస్తున్న ప్రదేశంలో గొడవ జరగడం జరిగింది. ఈ యొక్క గొడవను మనసులో పెట్టుకొని శంకరయ్యను చంపాలని ఉద్దేశంతో పోచమల్లు తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన శంకరయ్య ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగినది. మృతుని అల్లుడి ఫిర్యాదు మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు ఒడ్నాల పోచమల్లు ను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేసు ను విచారించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు నిందితునికి జీవిత ఖైదు తో పాటు 5000 / రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్ గారు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ లు నాగేందర్,లక్ష్మీబాబు గార్లు, ఎస్.ఐ రవీందర్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## నిందితునికి 60 సంవత్సరములు కఠిన కారాగార జైలు శిక్ష

- ప్రతి కేసులో రూ 1000/ జరిమాన
- ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం

ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ద్వారా నిందితుడికి జైలు శిక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ముగ్గురు మైనర్ బాలికల పై నిందితుడు శివరాత్రి ముత్తయ్య అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై నరేష్ కేసు నమోదు చేయగా డిఎస్పి లు వెంకటస్వామి,రఘు చంధర్ కేసును విచారించడం జరిగింది. జిల్లా ఎస్పి గారి ఆదేశాలమేరకు విచారణను వేగవంతం చేసిన పోలీసులు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధారాలు సమర్పించ గా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు ఈ రోజున నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున మొత్తం 60 సంవత్సరములు కఠిన కారాగార జైలు శిక్ష కారగార శిక్ష మరియు 1000/ జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ గా రామకృష్ణ రావు ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీలు రఘు చంధర్ , వెంకటస్వామి గారు ,ఎస్.ఐలు సతీష్, నరేష్ గారు , కోర్ట్ కానిస్టేబుల్స్ శ్రీధర్, లైజనింగ్ కానిస్టేబుల్స్ కిరణ్ లు నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

## అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**-ఇరువురి రిమాండ్**

**ఇల్లంతకుంట , ప్రభాతవా ర్త :**



పొత్తుర్ గ్రామ శివారులో గల బిక్క వాగు నుండి వల్లంపట్ల గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల ను మంగళవారం స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . వల్లంపట్ల గ్రామానికి చెందిన కర్ల దినేష్ , మారుపాక వంశీలను రిమాండ్ కు తరలించామని తెలిపారు . ఇసుక రవాణా చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సీనియర్ సిటిజెన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**- రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్దుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు. అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను, సీనియర్ సిటీజేన్స్ పిలువు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు అభినందించారన్నారు. సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు.వృద్దుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్దులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లో వృద్దుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని,అసోసియేషన్ కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని,రైల్వే ఛార్జీల్లో వృద్దులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్దరించాలన్నారు. పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, తల్లిదండ్రుల,వృద్దుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ , సంయుక్త కార్యదర్శి టి.రాజ య్య, కథలాపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి,మేడి పల్లి అధ్యక్షుడు వి.గోవర్దన్ రావు, కార్యదర్శి ఎం.డి. బురానోద్దీన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొ న్నారు.

## ప్రభాకర్ కార్మికులకు చేసిన సేవలు మరువలేనివి

కోరుట్ల, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ యోధుడు, ఆల్ ఇండియా బీడీ కార్మిక సంఘాల జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ సి ప్రభాకర్ కార్మిక రంగానికి చేసిన సేవలు మరువ లేనివని సిపిఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. సిపిఐ నేత కార్మిక సంఘాల నాయకుడిగా జాతీయస్థాయిలో ఉద్య మించి హక్కులు సాధించి అమరుడైన కామ్రేడ్ చిలివేరి ప్రభాకర్ గారి 31 వ వర్ధంతి సభ సి. ప్రభాకర్ భవన్లో స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ నిరక్షరాశులయిన నిరుపేద బీడీ కార్మికులను ఐక్యం చేసి 1963 లో సంఘం ఏర్పాటు చేసి ఒక 1000 బీడీలకు ఒక రూపాయి కూలీ నుండి ప్రతి సంవత్సరం వేతనాలు పెంచుతూ ఒప్పందాలు చేసినా ఘనత సి ప్రభాకర్ ఉందన్నారు ప్రధాన మంత్రులైన ఇందిరా గాంధీ పీవీ నరసింహారావు వరకు అనేక సమస్యలను పార్లమెంటు వరకు తీసుకువెళ్లి చట్టాలు హక్కులు సాధించిన ఏకైక వ్యక్తిగా పేరు సి ప్రభాకర్ కే దక్కుతుందన్నారు ఏ ప్రైవేట్ ప్రభుత్వ సంస్థ రంగంలో లేని విధంగా బీడీ కార్మికులకు 1977లోనే ప్రావిడెంట్ ఫండ్ బోనస్ ఆదివారం జాతీయ పండుగల సెలవు దినం కూలి మరియు 1990లో కరువు భత్యం 1995లో కనీస పెన్షన్ చట్టాలు చేయించి నిరంతరం పోరాడి సాధించిన ప్రభాకర్ సేవలు మరువలేవని అని కొనియాడారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పి మాజీ ఎమ్మెల్యేలు సిహెచ్ రాజేశ్వరరావు చేసిన మల్లయ్య నేతృత్వంలో కలిసి రైతుల కోసం కార్మిక వర్గం కోసం అహర్నిశలు పనిచేశాడని ఆయన లేని లోటు ఇప్పటికీ ప్రజలలో నెలకొందన్నారు. నేటి రాజకీయ నేతలకు యువకులకు ఆయన ఆదర్శప్రాయుడని శ్రీ ప్రభాకర్ పేరు ఉన్న భవనం స్మారక లైబ్రరీ నిరంతరం కొనసాగిస్తున్నామని ప్రజలకు అనుకూలంగా ఇప్పటికీ ఆయన ఆశయ సాధనకు



కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బీడీ కార్మిక సంఘం నేతలు ఎండి మోలానా, ఎండి ముక్రం, కొక్కుల శాంత, ఎన్నం రాధా, కవి రచయిత రాస భూమయ్య, యన్నం రాధా రామిల్ల రాంబాబు సాంబార్ మహేష్, అందే రామయ్య, కొక్కుల గంగాధర్, మ్యాదరి గణేష్, వెన్న మహేష్, దాసరి మనోహార్, షేక్ చాంద్ పాషా, కుసుమ సత్యనారాయణ, భూమరెడ్డి, దశరథం, పద్మ, భాగ్య, భూమయ్య, సమీర్, రమేష్లు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగాన్ని ఆదానికి కట్టబెట్టేందుకు యత్నిస్తున్న మోడీ సర్కారు

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు**

**వేల్పుల కుమారస్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు ఆదాని చేతుల్లో విద్యుత్ రంగాన్ని పెట్టేందుకు తీవ్రంగా యత్నిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అన్నారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకోవడానికి కార్మికులకు, ఇంజనీర్లకు అండగా నిలవాలని సంఘీభావం తెలపాలని సిఐటియు దేశ వ్యాప్త నిరసనల్లో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛండీఘర్, ఉత్తరప్రదేశ్, తెలంగాణలో డిస్కంలు ప్రైవేట్ పరం చేస్తు న్నారని అన్నారు. దీంతోపాటు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి కూడా ప్రయత్నం చేస్తోందని అన్నారు. దీని వల్ల ప్రజలు మళ్లీ చీకటి రోజుల్లోకి పోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగ ప్రైవేటీకరణ అంశాన్ని మానుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య,




నాయకులు రాజన్న, గణేష్, కొమురయ్య, తిరుపతి, బి.రవి, పి.శ్రీనివాస్, అంజయ్య, కె.సంజీవ్, డి.రవి, బి.శ్రీనివాస్, ఎం.రాజయ్య, టి.సతీష్ తదితరులున్నారు.




### శ్రీ సరస్వతి విద్యా మందిర్లో ఘనంగా

## ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో పిల్లలందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ క్లాస్ రూమ్ లో ధ్వనించేలా చెబుతూ తమ క్లాస్ రూముల్లో కేక్ కట్ చేసుకొని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పిల్లలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. పిల్లలకు స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ దాసరి పరంధామ్, తోగిటి జగదీశ్వర్గారు మాట్లాడుతూ 2024 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ 2025 సంవత్సరం అడ్వాన్స్ గా పిల్లలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన సంవత్సరం లో మీరందరూ వినయ విధేయతలతో కలిగి ఉండాలని, మీ అందరూ కూడా మంచి భవిష్యత్తు కలగజేయాలని, మీ అందరూ రాబోవు కాలాలకు మంచి భావి భారత పౌరులుగా వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సంఘంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి స్వయంగా పాల్గొని కార్మికులకు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ పారిశుద్దంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువరానివని, కార్మికులు పారిశుధ్యంలో విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు, వార్డ్ కౌన్సిలర్లు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,మున్సిపల్ సిబ్బంది, మమత మల్టీ స్పెషాలిటీ వైద్యులు రాజేష్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగికి అనివార్యం

**- సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న డిజిఎం క్వాలిటీ కె.అమరేందర్ రెడ్డి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీఎం డి.లలిత్ కుమార్పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రమశిక్షణ, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతీ ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, కుటుంబ సభ్యులు వారని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం క్వాలిటీ బైద్య, ఎస్ఓటుజీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి రావు, సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి ఎఐటీయుసి ప్రతినిధి రాజు, డిజిఎం క్వాలిటీ సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, అధికారులు శ్రీధర్, బీమా, వీరారెడ్డి తదితరులున్నారు.



# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ లు సలీం, అబ్దుల్ రషీద్ గార్లను ని శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ రవీందర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్పీ అశోక్ కుమార్ ను సన్మానించిన మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ సిబ్బంది

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో మర్యాద పూర్వకముగా కలిసి శాలువతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, ఈ యొక్క జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. జాతరకు సంబంధించి ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి , ఎస్.ఐ సతీష్ ఆద్వర్యంలో జిల్లాలో ఉన్న ఇతర పోలీస్ అధికారులు, ఎస్.ఐ లు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే జాతరను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగల ను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సి న భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుం టామని తెలియజేశారు. యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్, ట్రస్ట్ సభ్యులు శాంతయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని దమ్మయపేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ముమ్మాడి స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ని పలు వడ్ల కేంద్రాలను మంగళవారం రోజు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీలత మండల కేంద్రంలో బీర్పూర్, నర్సింహులపల్లి, ఐకెపి సెంటర్లను తుంగూర్ పి పి సి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు తొందరగా చేపట్టాలని వీలైనంత తొందరగా కొనుగోలు కేంద్రాలను పూర్తి చేయాలని సిబ్బందిని అధికారులను ఆదేశించరు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేంద్రకుమార్, బీర్పూర్ ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ రాహుల్, ఏవో రాజకుమార్, ఏ ఈ ఓ వినోద్, మహిళా సంఘాల సీసీలు రమేష్, పుష్పలత మాజీ సర్పంచ్ గుడిసె జితేందర్, సెంటర్ నిర్వాహకులు పిఎసిఎస్ బీర్పూర్ సెక్రెటరీ తిరుపతి సెంటర్ ఇన్చార్జి మహేష్ మరియు తదితరులు లు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయం

**- మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువలా జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పదవి విరమణ ఆవుచున్న మునుగూరి గంగారాం , మల్యాల పోచయ్య లను మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ సత్కరించారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మునుగురి గంగారాం మరియు మల్యాల పోచయ్య గారు మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు అత్యంత ముఖ్యమైన పారిశుధ్య సేవలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అందించడం చాల గొప్ప విషయమని అభినందించారు. అలాగే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఉంటుందని, వీరు శేష జీవితం సంతోషముగా, ఆయురారోగ్యాలతో ఆనందముగా ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమములో కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పుట్ట గొడుగుల పెంపకం పై సలహాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామ రైతు వేదిక లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందు లో భాగంగా పుట్ట గొడుగుల పెంపకం మరియు వాటి లాభాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. పుట్ట గొడుగుల మార్కె టింగ్ సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రామిరెడ్డి అను రైతు అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. ఇట్టి కాన్ఫరెన్స్ లో ఏఈఓ లు రాజేష్ , శ్రీలత , గ్రీష్మ, మరియు రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# శ్రీ చైతన్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని చైతన్య పాఠశాలలో నిర్వహించిన జాతీయస్థాయి పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ, 186 మంది విద్యార్థులు 2 వ లెవల్ కి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందవి ఇలాంటి లక్ష్యాలను మరెన్నో సాదించాలని విజయాలకు చైతన్య పెట్టింది పేరని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఎంరాజు, కోఆర్డినేటర్ జయరాజు, నాగరాజు , అకాడమిక్ డీన్ బిడారి శ్రీనివాస్, ఐపిల్ ఇం. కిరణ్, మురళి, సి. ఇట అజయ్, గణిత, బౌతిక, రసాయన శాస్త్ర అద్యాపక బృందం, పప్రైమరీ ఇన్చార్జి స్వాతి, కీర్తన ఉపాద్యాయిని, ఉపాద్యాయులు విదార్థిని విద్యార్థులు సాల్గొన్నారు .

# యాదాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు జి.రాజే శం గౌడ కుటుంబ సమేతంగా మంగళ వారం యాదాద్రి లక్ష్మీ నరసిం హస్వామిని దర్శించుకోవడం జరిగింది జి.రాజేశం గౌడ్ మాజీ మంత్రి తో పాటు కూతురు అల్లుడు హరిత క్రాంతి కాసారం పండితుల ద్వారా వేద ఆశీర్వచనం పొందడం జరిగింది.

# విద్యార్థి పోరాటాల దిక్సూచి ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



విద్యారంగా సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని జగిత్యాల పట్టణ నాయకులు శ్రీనాథ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్వీట్స్ పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా పట్టణ నాయకులు శ్రీనాద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్టం త్రివేండ్రం నగరంలో అధ్యయనం పోరాటం నినాదంతో నేటికీ 55 సంవత్సరాలు దేశంలో అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని, శాస్త్రీయ విద్యా విధానం అందించాలని పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఈ దేశంలో పనిచేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ విద్య రంగ సమస్యలపై పోరాటాలు చేయడంలో ఒక దిక్సూచిగా ఎస్ఎఫ్ఐ ఉన్నదని చెప్పారు. ప్రభుత్వాలు విద్యను పూర్తిగా కార్పొరేటికరణ, ప్రైవేటీకరణ చేస్తున్నాయని శ్రీనాథ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో చందు, శివ, వరుణ్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పాలసీ ప్రకారం రవాణా జరగాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ఖీఇసుక పాలసీఖీప్రకారం ఇసుక రవాణా జరగాలని,అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మెటుపల్లి, మల్లాపూర్ మండలాల్లో గల ఆత్మకూర్, సాతారం గ్రామాల్లో ఉన్న ఇసుక రీచ్ వాగులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కలెక్టర్ మాట్లాడుతూ..ఇసుక రీచ్ లు ఉన్న ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు ఆదేశించారు.అలాగే ప్రభుత్వం గుర్తించిన ఇసుకరీచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. తహసీల్ కార్యాలయ సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని , అధికారులు సమన్వయంతో పని చేస్తూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,



జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్,నాయబ్ తహసిల్దార్ రాజ్ మహమ్మద్,ఆర్ ఐ ఉమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కల్వకుంట్ల సేవలు అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త :



కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా కల్వకుంట్ల సుజిత్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు చిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన పోటో ఫ్రేంను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి బహుమతి గా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్‌ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

### జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన సందర్భంగా విద్యార్థులకు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ దీన్ దయాల్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ సుజిత్ రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాట్లు , రానున్న కాలంలో రాజకీయంగా మరింత రాణించాలని కోరుతున్నట్లు తెలిపారు. మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కూతుబ్ పాషా, టిపిసిసి ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అంధె మారుతి బాపూజీ. సోషల్ మీడియా జిల్లా కోన రాకేష్ నాయకులు వెంకటగిరి. మొగిలి రాజేందర్ శీను అన్వర్ అయ్యప్ప స్వాములు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అమ్ముల పవన్,పట్టణ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు సమీర్ సర్కార్,ముద్దం ప్రశాంత్, మాజీద్, జీదుల శ్రీలోక్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దామెర రాజశేఖర్ రెడ్డి,నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొద్ద రాజు,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మన్ అధ్యక్షులు మగ్గిడి నందం,కల్లెడ గంగాధర్,యండి జఫర్ బ్లెండ్ల శ్రీకాంత్, పొన్నం భూమనందం,ఇప్పపల్లి గణేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి,గోపిడి నరేష్,సాల్ల సునీల్,మహమ్మద్ రహీమ్,దామ రాజేష్, దండవేణి నర్సయ్య,బద్దం అశోక్ రెడ్డి, శంకర్,మైన ఉమేష్,ముద్దం ప్రశాంత్,నల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు

# 2025 టిజిసెట్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధారణ గురుకుల పాఠశాలల్లో 202425 సంవత్స రానికి ఐదవ తరగతి నుండి 9 వతరగతి ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశపరీక్ష టిజిసెట్ 2025 కు ఆన్ లైన్ లో ధరఖాస్తులను స్వీకరిస్తు_న్నట్లు జిల్లా సమన్వయ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, జగిత్యాల ఓఎల్ పి.వెంకటేశ్వర్ రావు గవల్ తెలిపారు. 202425 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4 నుండి 8వ తరగతి వరకు చదువు తున్న యస్ సి, యస్ టి, బిసి, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకోవటానికి అర్హులు అని తెలిపారు. తల్లి దండ్రుల వార్షికాదాయము పట్టణాలలో రెండు లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయల లోపు ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అంతర్జాలం ద్వారా లేదా వెబ్ సైట్ ద్వారా రూ.100/ మాత్రమే రుసుము చెల్లించి అంతర్జాలం ద్వారా పేరు నమోదుచేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో కనబర్చిన ప్రతిభ మరియు విద్యార్థుల ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనతో పాటు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించ బడతాయి.

ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు ప్రాస్పెక్టస్ ల కొరకు పై వెబ్ సైట్ లను సంప్రదించవచ్చని తెలిపారు. ధరఖాస్తులు సమర్పించుకోవటానికి ఇప్పటికే ప్రారంభమైనవి మరియు చివరి తేది: 01.02.2025. ఈ ప్రవేశపరీక్ష 23.02.2025 నాడు నిర్వహించబడుతుందని తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించిన కలెక్టర్


మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో పలు వార్డు లో ఇళ్లలేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని, ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రెగుంట గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించి, లబ్దిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి, వివరాలను నమోదు చేయించి,త్వరితగతిన సర్వేని పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా రాజేష్

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం రాజేశం ను మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినట్లు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా గంధం రాజేష్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో నాకు ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు సుజిత్ రావుకు ఋణపడి ఉంటానని , నిబద్ధతతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, తన వంతు బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ విజయాని కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కూన గోవర్ధన్ , మొగిలిపేట విడిసి ఛైర్మెన్ మహబూబ్ ఖాన్ , నాయకులు మిట్టపెల్లి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మురళీకృష్ణ ఆలయంలో పుష్పాభిషేకం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా పుష్పాభిషేకం వైభవంగా నిర్వహించారు .ఈ సంద ర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరించగా.. అర్చకులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మొదట స్వామి వారికి అబిషేకం నిర్వహించి సువాసన గల పువ్వులతో అభిషేకం చేసారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కటకం శంకర్, కోట కిరణ్ ,ఏల్మి రవి, చిటుమీల్ల శ్రీనివాస్, ప్వాపట్టి అరుణ్, జలందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు మంజూరు చేయాలని మంత్రికి వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ టెంపుల్ ప్రధాన రహదారి నుండి కొత్తపల్లి మీదుగా శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు నేరుగా హైదరాబాద్ తరలి వెళ్లి మంత్రికి వినతి పత్రం సమర్పించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రం నుండి కొత్తపల్లి మీదుగా కామారెడ్డికి వెళ్లే ప్రధాన రహదారి అయిన రోడ్డు అడుక్కో గుంతతో రోడ్డు కొత్తపల్లి రహదారి అధ్వానంగా మారిందని మంత్రికి వివరించారు. ఇక్కడి నుండి వివిధ పై చదువులకై కామారెడ్డి తదితర ప్రాంతాలకు విద్యార్థులు మరియు ప్రజలు నిత్యం వెళుతుండి అధ్వానమైన రోడ్డుపై అవస్థలు పడుతున్నారని మంత్రికి తెలిపారు. గ్రామానికి డబుల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మాజీ సర్పంచ్ అక్కపల్లి రాజనర్సింహారెడ్డి తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ కుకునూరి రాజనర్సు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాద్, పెద్దూరు గణేష్, ఎలక రాజు, వంగ గోపాల్ రెడ్డి, మాడుగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నత సేవ పథకంకు ఎంపికైన అదనపు ఎస్పీ చంద్రయ్య

స్రిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినం దుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టా త్మకమైన పోలీస్ సేవ పతకాలకు పలువురు పోలీస్ అధికారులు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుం దని,పోలీస్ శాఖలో విశేషమైన సేవలందిం చినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు అందుకోనున్న పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. మహోన్నత సేవ పథకానికి జిల్లా అదనపు ఎస్పీ డి.చంద్రయ్య(అడ్మిన్) ఎంపికయ్యారు ఆలాగే



సేవ పథకంకు యాదగిరి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ , సత్యనారాయణ, బోయి నపల్లి హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి శ్రీనివాస్,రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్, 5.సాయి మహేష్, కానిస్టేబుల్లు ఎంపికయ్యారు. వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

**-వచ్చే బడ్జెట్లో యావర్ రోడ్డుకు 100 కోట్లు కేటాయించాలి**

**-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశాను**

**-రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, జగిత్యాల యావ రోడ్డుకు వచ్చే బడ్జెట్లో 100 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మంగళవారం శాసనమండలి సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు పాత్రికేయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల శాసనసభ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రాంతానికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం మన అందరి జీవితాలలో వెలుగులు నింపాలని సభ్య సమాజం అంతా కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానుజగిత్యాల శాసనసభ నియోజక వర్గానికి సంబంధించి ఏ ఎన్నిక వచ్చిన ప్రధా నంగా చర్చకు వచ్చేది యావర్ రోడ్ విస్తరణ ఏ రాజకీయ పార్టీ అయిన ఏ అభ్యర్థి అయిన వాస్తవంగా కూడా జగిత్యాల పట్టణం ప్రధాన దారి యావర్ రోడ్ వాస్తవంగా యావర్ రోడ్ 40 ఫీట్ తదుపరి కాలంలో నేను 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరింపబడడం 60 ఫీట్లు మనం అమలు చేసుకోవడం కొంత మేరకు మనకు ఉపయోగానికి వచ్చిందితదుపరి కాలంలో యావర్ రోడ్ రద్దీ పెరగడంతో ట్రాఫిక్ డైవర్షన్ కోసం బైపాస్ రోడ్ వేసుకున్నాం బైపాస్ రోడ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందో దానితో కొంతమేరకు ట్రాఫిక్ డైవర్షన్ జరిగింది దానితోపాటు పట్టణం కూడా విస్తరింపబ డిందితదుపరి కాలంలో పెరుగుతున్నటువంటి జనాభా వాహన రద్దీ దృశ్య 60 ఫీట్ల రోడ్ 100 ఫీట్లు చేయాలని ఆలోచన ప్రజలలో కానీ ప్రజాప్రతినిధులలో కానీ రావడం 2016 2017 అప్పటి మున్సిపల్ 60 ఫీట్ల నుండి 100 ఫీట్లకు విస్తరింప చేయబడే విధంగా మున్సిపల్ ఆమోదంతో పాటు కమిషనర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ నివేదించారువారు కూడా పరిశీలించి గుర్తించి విస్తరింప చేయవలసిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వానికి నివేదింప చేయబడడం జరిగింది ప్రభుత్వానికి నివేదిక పంపించారుఅప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోకపోవడం తదుపరి 2018 ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం అప్పుడు 60 ఫీట్లను 100 ఫీట్లకు విస్తరింప చేయడానికి నిర్ణయం తీసుకున్నారురోడ్డు విస్తరణ అమలుకు వచ్చేసరికి కేవలం ఎక్కడ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో అక్కడ మాత్రమే దానిని 100 ఫీట్ల వరకు విస్తరింపచేయడం జరిగిందిప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ వచ్చిన వాటికి మనం పరిహారం చెల్లించాల్సి ఉంటుంది ప్రభుత్వం ప్రైవేట్ ప్రాపర్టీస్ చెల్లించాల్సిన పరిహారం చెల్లింపచేయడానికి కావలసిన నిధులు సమకూర్చలేకపోవడంతోని ఈ ప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ ఉన్నాయో అక్కడ 100 ఫీట్లు అమలు చేసుకోలేకపోయాంకేవలం ప్రభుత్వ కార్యాలయాల ముందు 100 ఫీట్లకు విస్తరింప చేశారురాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేట్ ప్రాపర్టీస్ పరిహారానికి నిధులు సమకూర్చలేకపోవడం దానితో ఆ రోడ్ ఆశించిన మేరకు వినియోగంలోకి రాకపోవడం ప్రజలలో ఇప్పటికి కూడా సమస్య ఆత్మకంగా ఉన్నదిప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం నాకు శాసనసభ్యుడిగా అవకాశం లభించుకున్న ఇక్కడి స్థానిక పౌరుడిగా బాధ్యతగా శాసనమండలి సభ్యుడిగా ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందిప్రధానంగా జగిత్యాల పట్టణానికి సంబంధించి ఈ రోడ్డు యావర్ రోడ్ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్తే వారు నివేదిక కోరారు స్థానిక మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ గారికి పంపారుజిల్లా కలెక్టర్ గారు పరిశీలింప చేసి 100 ఫీట్ల రోడ్ ను గుర్తించి నిధులు ఏ మేరకు అవసరం పడుతుందని అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదించారుఈ నివేదిక ప్రభుత్వంలో ఉన్నది గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇక్కడున్న పరిస్థితి లో ఈ యావర్ రోడ్డు విస్తరణ అత్యంత ఆవశ్యకత సంతరించుకున్నటువంటి అంశం పట్టణ అభివృద్ధి శాఖ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధీనంలోనే ఉంది ఈ అంశాన్ని ప్రాధాన్యతో తీసుకొని జగిత్యాల జిల్లా కేంద్రం కావడం రద్దీ పెరిగిపోయింది దాని దృశ్య ఒక 100 కోట్లు జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతోని పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ యావర్ రోడ్ 100 ఫీట్లకు విస్తరణకు కావలసిన నిధులను సమకూర్చడం ప్రధాన బాధ్యతగా తీసుకొని నేను సీఎం కి ఇచ్చిన లేక కు అనుగుణంగా తీసుకొని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించారు నూతన సంవత్సరం రేపు ఫిబ్రవరి మార్చిలో బడ్జెట్ వస్తుంది రేపు వచ్చే బడ్జెట్ లో నిధుల సమకూర్చేవిదంగా ప్రభుత్వానికి నివేదించాలి అని భావనతోని ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ఈ అంశాన్ని వారి దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందియావర్ రోడ్ విస్తరణకు కావలసిన నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయేటువంటి నూతన సంవత్సరంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని ఆశిస్తూ మన జగిత్యాల ప్రాంతానికి సంబంధించి యావర్ రోడ్ విస్తరణకు 100 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తున్నాను అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ గాజుల రాజేందర్ దుర్గయ్య మన్సూర్ ,జున్ను రాజేందర్ రాధా కిషన్ గంగాధర్ పిప్పరి అనిత ఎం ఎ భారీ ,యూత్ నాయకులు గుండామధు , బీరం రాజేష్, స్వామి రెడ్డి ,ముఖేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు




# బాలికలు ధైర్యంతో ముందుకు పోవాలి

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:



బాలికలు ఆత్మస్థైర్యం ,ధైర్య సాహసాలు కలిగి ఉండాలని స్థానిక పోలీసులు సూచించారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో మంగళవారం పోలీస్ అక్క కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. అదే విధంగా చదువులో కూడా అబ్బాయిలపై పోటీ పడి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు . ప్రతి రంగములో ముందుండి తల్లి తండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు . ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి , మహిళా కానిస్టేబుల్ ప్రవళిక , కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డిలతోపాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సేవలు మరువలేనివి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**- జిల్లా ట్రెజరీ అధికారి కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా కాట్నపల్లి నీరజ సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కొనియాడారు. డీటీఓ కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాట్నపల్లి నీరజ ట్రెజరీ శాఖలో దాదాపు 38 ఏండ్ల క్రితం జూనియర్ అకౌంటెంట్ నుంచి తన సేవలు మొదలు పెట్టి, అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జనవరి 20 వ తేదీ 2021 నుంచి డిసెంబర్ 31 వ తేదీ 2024 వరకు సేవలు అందించారని పేర్కొన్నారు. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

**దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 31 ప్రభాత వార్త :**

మండల పరిధిలోని రామచంద్రపురం , వడ్లగూడెం గ్రామ శివారులో కోడిపందాల స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడి చేసి నాలుగు కోడిపుంజులు, 5 ద్విచక్ర వాహనాలు, రూ : 5,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకున్నామని, మరో ఏడుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగకు ఎవరైనా ఆర్గనైజ్ చేసి కోడిపందాలు, జూద స్థావరాలు నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



రామడుగు ప్రభాతవార్త : మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ మేరకు ఇందిరమ్మ కాలనీలో ఎన్ఆర్ఈజీ ఎస్ పథకం కింద పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ , బొమ్మరవేణి తిరుపతి మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు మాజీ సర్పంచులు కాద శంకర్ కోల రమేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఏఎంసివైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి , పంజాల శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్లు బాబు, శేఖర్, ఎల్లమ్మల కృష్ణ , మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులవుతారు

## కార్మిక శాఖ అధికారి రఫీ



చొప్పదండి ప్రభాతవార్త విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులు అవుతారని కరీంనగర్ కార్మిక శాఖ అధికారి ఎండి రఫీ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు సమయాన్ని వృధా చేయవద్దని గడిచిన కాలం తిరిగి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు విద్యార్థులు ప్రాథమిక దశలోనే విద్యపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి సాధించాలని పట్టుదలతో ముందడుగు వేయాలని అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించి కార్పొరేటుకు దీటుగా విద్యను అభ్యసిస్తున్న అక్షయ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థుల ప్రతిభ చూసి ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మీనాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



చొప్పదండి ప్రభాతవార్త :పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంభోజీ శేఖర్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మానవ జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు మన దినచర్య క్యాలెండర్ ప్రకారము కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా మీనాక్షి ఆస్పత్రి యాజమాన్యానికి వైద్యులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సదానందం ఎడ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# సాన్వి కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: కరీంనగర్ సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీలో నూతన సంవత్సర వేడుకలను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ కేక్ కట్ చేసి ప్రారంభించారు..మంగళవారం విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రభుత్వం 2024 సంవత్సరం పూర్తి చేసుకొని 2025 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు రా ష్ట్రరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందరూ సురక్షిత ప్రయాణం చేయాలని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాణాపాయం లేకుండా ఇతరులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవా లన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. 2025 సంవత్సరం ప్రజలకు అందరికీ అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు..

## ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన పతకాలను అందుకోనున్న జిల్లా పోలీసులు

### ఎంపిక అయినవారిని అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాల కు అందుకోనున్న పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు ( సేవ పథకం)స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ రాజు ( సేవ పథకం)సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ (సేవ పథకం)డిస్ట్రిక్ ఆర్మ్ రిజర్వుడ్ విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నసీముద్దీన్ (సేవ పథకం) డిస్ట్రిక్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య (సేవ పథకం) రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ తకీయుద్దీన్ (సేవ పథకం)రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పోచయ్య(సేవ పథకం) రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మోహన్ లాల్(సేవ పథకం)

## బుగ్గారం ఎక్స్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



బుగ్గారం ప్రభాతవార్త :జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం ఎక్స్ రోడ్ వద్ద కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి తోపాటు ఏఎస్ఐ అర్జున్ పవర్ పులి రవికుమార్ చిరుత నవీన్ బుగ్గారం ఎక్స్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించారు

# పారిశుధ్య పనులను తనిఖీ చేసిన కమిషనర్



కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త: పజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ 5, 27 వ డివిజన్ లో పారిశుధ్య అధికారులతో కలిసి పర్యటించారు. హుస్సేన్ పుర ప్రాంతంలో పలు కాలనీల్లో పాదయాత్ర చేసి గల్లీలోని రోడ్లను, ఒపెన్ డ్రైనేజీల తనిఖీ చేసి పరిశుభ్రత పనులను పరిశీలించారు. పారిశుధ్య పనుల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కలిగించేలా నగరంలో పారిశుధ్య పనులు చేయాలన్నారు. ఇరుకు గల్లిలతో పాటు ప్రధాన రహదారుల్లో కూడ చెత్తను ఊడ్చి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. అంతే కాకుండా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు సిల్టు చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు డోర్ టూ డోర్ చెత్తను కార్మీకులు తప్పక సేకరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. తడి పొడి చెత్తను వేరుగా స్వీకరించి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహారా బాను, గౌసియా బేగం అబ్బాస్ సమీ అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్‌లో నూతన సంవత్సర వేడుకలు




కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుండా రోజు వారి కార్యక్రమాలను చేపట్టడానికి ఉత్సాహం కల్గిస్తుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.మంగళ వారం కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్లలో , అల్ఫోర్స్ టైనీటాట్స్ లో, అల్ఫోర్స్ గర్ల్స్ ఇ టెక్నో స్కూల్లో , కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, అట్టహాసంగా నిర్వహించినటువంటి ముందస్తు నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 2024 సంవత్సరంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చాలా చక్కటి ఫలితాలతో పాటు భారతదేశంలోని ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లో సీట్లు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి ఆశయ సాధనకై కృషిచేసి తల్లిదండ్రులను తృప్తి పరచాలని తెలియజేశారు.ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించాలని, కుటుంబానికి ఖ్యాతి తేవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాటలను అనుసరిస్తూ ఉపాధ్యాయుల మాటలకు గౌరవం ఇస్తూ, వారు తెలిపినటువంటి మార్గాన్ని అనుసరించి వారి లక్ష్యాన్ని చాలా సులభంగా సాధించి ఉత్తమ జీవితాన్ని అనుభవించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, గేయాలు చాలా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఆర్ ఎస్సై



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ కమీషనరేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగంలో డ్రైవర్ గా పనిచేస్తూ పదవీకాలం ముగిసిన మిర్జా హాసన్ అలీ బేగ్ దాదాపు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి మంగళవారం పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏ.ఆర్.ఎస్సై మిర్జా హాసన్ అలీ బేగ్ కి పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కుమారస్వామి(ఎం. టి. ఓ.), ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడాల సురేందర్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# భగవతి,ఆర్విన్ ట్రీలో క్రీడా బహుమతుల ప్రదానోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: 2024 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం చెప్తూ కరీంనగర్ భగవతిఆర్విన్ ట్రీ పాఠశాలలో నూతన సంవత్సర కాలమానిని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చైర్మెన్ బి. రమణరావు పాల్గొని ఈ సంవత్సరం క్యాలండర్ ని విడుదల చేశారు. గత మూడు రోజులుగా నిర్వహించినటువంటి క్రీడలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఫిట్ ఎక్స్ పో 2024 పేర నిర్వహించిన వివిధ రకాలైన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. బహుమతులను అందజేశారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలంటే ఎంతో ఇష్టంగా ఉంటుందని అందుకే విద్యార్థుల్లో ఆటలపై మక్కువ పెంచాలనే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



శంకరపట్నం, ప్రభాతవార్త: శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్ రికార్డులను, ఫార్మసిని పరిశీలించి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వసతులను కల్పిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం మహిళా హెల్త్ క్యాంపులను గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని, మహిళా హెల్త్ క్యాంపు లలో మహిళలు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం తహసిల్దార్ బత్తుల భాస్కర్, మండల వైద్య అధికారి గొట్టె శ్రావణ కుమార్ ఎం పి ఓ ప్రభాకర్ వైద్యులు, వైద్య సిబ్బంది. రోగులు తదితరులు ఉన్నారు

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు సమీపంలో గల భూమిని కొంతమంది నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి కబ్జా చేశారంటూ 10వ వార్డ్ కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి - మల్లయ్య ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి - మల్లయ్య మాట్లాడుతూ.... నాయిని చెరువు శిఖం భూమైన 808/బి,808/ఈ లో గల దాదాపు 5 గుంటల భూమిని కొంత మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు కబ్జా చేసి వాటిని ప్రజలకు విక్రయించడం జరుగుతుందని, దీని వలన ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, భూమి నాయిని చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ లో ఉందని, దీనిని అమ్మడం గాని కొనడం కానీ చేయకూడదని ఇటీవలే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ తో పాటు తహశీల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. స్పందించిన కమిషనర్ అట్టి భూమిలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని సబ్ రిజిస్ట్రార్ కు సైతం పంపించడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఎవరికి విక్రయించకుండా చూడాలని వారు కోరారు.

# అథ్లెటిక్స్‌లో రైజింగ్ స్టార్

**- విజయానికి సంగీత ప్రయాణం**

**- గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి క్రీడల వరకు**

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ కుటుంబానికి చెందిన మోటం రమ - శ్రీనివాస్ దంపతుల ఒక్కగానొక్క కుమార్తె సంగీత అనే యువ క్రీడాకారిణి అథ్లెటిక్స్‌లో దూసు కుపోతోంది. ప్రస్తుతం స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. చిన్నతనం నుండే ఆటపాటల్లో రాణి స్తున్న సంగీత గత కొద్ది సంవత్సరాలుగా అథ్లెటిక్స్ హామర్, డిస్కతో, జావలింత్రో లో రాణిస్తూ ఎన్నో పథకాలు, మెడల్స్ సాధించింది. గతంలో జాతీయస్థాయిలోనూ రాణించిన ఈ క్రీడాకారిని ప్రస్తుతం జరుగుతున్న ఎస్‌జిఎఫ్, పోటీల్లో జిల్లాస్థాయి నుండి, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించింది. ఈవెంట్‌లలో నిలకడగా పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నది. ఇటీవల ఆమె రాష్ట్ర స్థాయి పోటీలలో హ్యామర్ త్రో ఈవెంట్‌లో రెండవ స్థానం, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో ఈవెంట్‌లలో మూడవ స్థానం సాధించింది.

**- జాతీయ స్థాయి పోటీ వేచి ఉంది**

జనవరిలో జార్ఖండ్‌లో జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు సంగీత ఇప్పుడు సిద్ధమైంది. ఆమె ఇంటికి మరిన్ని అవార్డులు తెచ్చి రాష్ట్రం గర్వించేలా చేస్తుందని ఆమె కుటుంబం, స్నేహితులు, కోచ్‌లు నమ్మకంగా ఉన్నారు.

**- స్పాన్సర్స్ ముందుకు వస్తే మరిన్ని పథకాలు**

సంగీత తల్లిదండ్రులు మోటం శ్రీనివాస్ - రమ తమ కుమార్తె సాధించిన విజయాలపై గర్వపడుతున్నారు. ఆమె కృషి, అంకితభావం, ఆమె కోచ్‌ల మార్గదర్శకత్వం ఆమె విజయానికి కారణమని వారు పేర్కొన్నారు. సంగీత అథ్లెటిక్ కెరీర్‌కు సహకరించాలని, మరిన్ని పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి కీర్తిని తీసుకురావాలని కుటుంబ సభ్యులు స్పాన్సర్‌లకు విజ్ఞప్తి చేశారు.

**- స్థానిక సంఘం యొక్క మద్దతు, ప్రశంసలు**

అథ్లెటిక్ అరేనాలో ఆమె సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తూ స్థానిక సంఘం సంగీతకు తన మద్దతును, ప్రశంసలను అందిస్తోంది. ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, మాజీ ఉప సర్పంచ్ రమేష్‌లు సంగీతను అభినందించారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# పంగిడిపల్లిలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

కమలాపూర్, ప్రభాత వార్త:



మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వం మాది అని కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలపూరి కనకరత్నం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగేందర్ అన్నారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ అధిక శాతం రైతులకు లబ్ధి చేకూరిందని, రెండు రోజుల క్రితం కొంతమంది రైతులు చేసిన కార్యక్రమం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా ఉందని అన్నారు. వారు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని 2 లక్షలకు పైన ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా కాలేదని అందులో ఉన్న వారు వాళ్లేనని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంచార్జీ ప్రణవ్ బాటలు వేస్తూ ప్రజల్లో ఎల్లవేళలా ఉంటున్నాడని, ప్రతి పథకం ప్రజలకు అందేలా చూస్తామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఇతర పార్టీల మాటలు నమ్మవద్దన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. కాగా వీరి మీడియా సమావేశం కు వచ్చిన ఓ రైతు మన దగ్గర ఎక్కడ అధిక శాతంలో రైతు రుణమాఫీ అయిందో చూపాలని, చూపిస్తే ముక్కు నేలకు రాస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు తిప్పారపు యుగేందర్, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలపురి కనకరత్నం, సాంబయ్య, రాజు, చిన్న బాబు, శ్రీను, ఆదిరెడ్డి, నర్సయ్య, లింగారావు, లింగమూర్తి, రైతులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలి

**- ఎస్ఐ తిరుపతి**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని రైతులు, యువకులు, విద్యార్థులు, మేదావులు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల నీ ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎలాంటి ఈవెంట్స్ ఏర్పాటు చేయడం కానీ గుంపులు ఉండి వేడుకలు నిర్వహించడం కానీ చేయకూడదన్నారు. రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ మిగతా ప్రజలకు ఇబ్బంది కరంగా ప్రవర్తించినట్లైతే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోషకరమైన వాతావరణములో జరుపుకోవాలని సూచించారు.

# 11వ గని మెనేజర్‌కు టిబిజికెఎస్ ఫిట్ కమిటీ పరిచయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని మెనేజర్ బెరుగు మల్లేశంకు నూతనంగా ఎన్నికైన గని టిబిజికెఎస్ ఫిట్ కమిటీని యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మంగళవారం పరిచయం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సంస్థ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. అదే సమయంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంకోసం కృషి చేస్తామని, యాజమాన్యం సహకరించి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి వాసర్ల జోసెఫ్, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, డివిజన్ ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాస్, పల్లె సురేందర్, మాసాడి సాయి చరణ్, చంద్రు తదితరులున్నారు.

# హుజూరాబాద్ వార్త



## డ్రైవరన్న.. నీ సేవలు మరవలేనివి

**-ఘనంగా జొంగోని రాజమౌళి పదవి విరమణ వేడుకలు**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:




ప్రజలు నిత్యం ప్రయాణించే వాహనాలలో గమ్యస్థానానికి ఎటువంటి ఆటంకం లేకుండా, చేర్చే వారిలో టిజిఎస్ ఆర్టీసీ డ్రైవర్లు ముందుంటారు. గత 30 సంవత్సరాలుగా ఆర్టీసీ రంగానికి తన వృత్తి నిబద్ధతతో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడంలో ఎన్ని ఒడుదుడుకులను ఉన్న, ప్రయాణీకులను సురక్షితంగా చేర్చడంలో జొంగోని రాజమౌళి సేవలు మరవలేనివని ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జొంగోని రాజమౌళి పదవి వీరమణ కార్యక్రమానికి, డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ముఖ్య అతిథిగా హజరై రాజమౌళికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ అర్టీసీలో ప్రమాద రహిత డ్రైవర్‌గా 30ఏళ్లుగా పలు డిపోలలో సేవలు అందించి, ఎందరో అధికారుల మన్నలను పొందిన వారిలో రాజమౌళి ముందు వరుసలో ఉంటారన్నారు. రాజమౌళి చేసిన సేవలు ఆర్టీసీ సంస్థ ఎల్లవేళలా గుర్తుచేసుకుంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు రాజమౌళి కుటుంబాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో హెడ్ క్లర్క్ నజీరుద్దీన్, ఎడిసిలు అల్లకొండ బాపురెడ్డి, టి సమ్మిరెడ్డి, ఎంసి పంజాల శ్రీనివాస్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎంజీఎన్ఆర్ఇజిఏ నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా కమలాపూర్ ఏపీఓ రమేష్

కమలాపూర్, ప్రభాత వార్త:



మంగళవారం హన్మకొండ జిల్లాలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అదనపు ప్రోగ్రామ్ అధికారులు (ఏపీవోలు) కొత్త కమిటీని ఏర్పాటు చేసేందుకు డిఆర్డిఏ కార్యాలయంలో సమావేశమయ్యారు. మునుపటి కమిటీ సభ్యులు వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారు. వారి పదవీకాలం కూడా ముగిసింది. కొత్త కమిటీ సభ్యులు మెజారిటీ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో డిఆర్డిఓ మేన శ్రీనివాస్ సమక్షంలో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా పెరుమాండ్ల కుమారస్వామి, ఏపీవో భీమదేవరపల్లి వర్కింగ్ ప్రెసెడెంట్ నక్క కుమారస్వామి, ఏపీవో ఐనవోలు, ఉపాధ్యక్షులు అనిత, ఏపీవో శాయంపేట, ప్రధాన కార్యదర్శి నలువూసుల రమేష్, ఏపీవో కమలాపూర్, కోశాధికారి, మార్క సంపత్, ఏపీవో ధర్మసాగర్, సహాయ కార్యదర్శి కలకోట్ల విజయ లక్ష్మి ఏపీవో హసన్ పర్తి, ఈసీ సభ్యులు మార్త ఇందిర ఏపీఓ పరకాల, కె. విజయ ఏపీవో వేలేరు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలును పర్యవేక్షించడానికి, పథకం యొక్క ప్రయోజనాలు ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూసేందుకు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు.

# విద్యార్థులు బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:








నేటి విద్యార్థులు బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ అన్నారు. ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ టెక్‌నోవా 2024 కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య, విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ హాజరై ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా విద్యార్థులు తమ సొంతంగా తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎన్టీపీసీ మోడల్ ప్రాజెక్ట్, ఓపెన్ కాస్ట్, రిమోట్ కంట్రోల్ కార్, క్లాపింగ్ స్విచ్ ఆఫ్ అండ్ ఆన్‌లైట్, చంద్రయాన్ మోడల్ ప్రాజెక్ట్, జెసిబి హైడ్రాలిక్ మొత్తం 450 రకాల ప్రాజెక్ట్‌లను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వాటిని పరిశీలిస్తూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని అభినందించారు. అనంతరం బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే ముఖ్యం కాదని, ఈ కంప్యూటర్ కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడే సమయం ఇదని, దేశానికి శాస్త్రవేత్తలను తయారు చేసే విధంగా తమ పాఠశాలలో బోధనలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కంది రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పరుపాటి అంజిరెడ్డి, రామగుండం అధ్యక్షుడు సమ్మారావు, జోసెఫ్ స్కూల్ హెచ్ఎం నోయల్ జోసెఫ్, హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ తదితరులున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో పూజలు చేసి వినూత్న నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్లు, వాహనాలను మూలన పడేయటం పట్ల నిరసిస్తూ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక నిర్వాహకులు మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపారు. మూలనపడున్న డెడ్ బాడీ ఫ్రీజర్లు, వాహనాలకు నల్లబ్యాడ్జీలతో పూజలు చేసి హారతి ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు మంచికట్ల దయాకర్, మద్దెల దినేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం నగర పాలక సంస్థ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారి ఉన్న సమయంలో ప్రజా పోరాటాలు చేసి వైకుంఠ రథాలు, వాహనాలు, వాటితోపాటు డెడ్ బాడీ ఫ్రీజర్లు కొనుగోలు చేయించడం జరిగిందని, ప్రస్తుతం వైకుంఠ రథాలు అందుబాటులో ఉన్నప్పటికీ డెడ్ బాడీ ఫ్రీజర్లు మాత్రం మూలనపడేశారని, వాటిని పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. దీనిపై అనేక సార్లు కమిషనర్ దృష్టి, పారిశుధ్య విభాగం అధికారులకు, ఇన్‌ఛార్జి నగర కమిషనర్‌కు పిర్యాదు చేసిన ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు. అదేవిధంగా పారిశుధ్య విభాగానికి సంబంధించి వివిధ రకాల వాహనాలు, ట్రాక్టర్లు ఆటో ట్రాలీలు పూర్తిగా మరమ్మత్తులకు నోచుకోకుండా వాటి లైఫ్ సర్వీస్ అయిపోయాయని, కానీ వాటిని డ్రైవర్లతో నడిపించడం కారణంగా డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని పోరాటాలు చేయడంతో నూతన వాహనాలు కొనుగోలు చేసి అలంకార ప్రాయంగా పెట్టారని ఆరోపించారు. మూలన పడిన డెడ్ బాడీ ఫ్రీజర్లు, వాహనాలను వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, సీసీమా, కంది సుజాత, రమా, కొమ్ము చందు యాదవ్, సుద్దాల అజురాజ్, శిరీష, రాజు కుమార్, షంషేర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత

**- రామగుండం సిపి ఎం.శ్రీనివాస్**
**- ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ఎఎస్ఐగా పదోన్నతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

పోలీసు శాఖలో పదోన్నతి హోదాతోపాటు మరింత బాధ్యతను పెంచుతుందని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్స్‌గా పని చేస్తూ ఎఎస్ఐగా పదోన్నతి పొందిన ముగ్గురికి రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ కమిషనరేట్‌లో మంగళవారం వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాలను అలంకరించి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సిపి అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా, శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతీ ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు,



ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, వామనమూర్తి, శ్రీనివాస్, సంపత్, సూపరింటెండెంట్స్ ఇంద్రసేనా రెడ్డి, మనోజ్ కుమార్, సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, స్వామి పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులకు సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



పోలీసు శాఖలో హోంగార్డుగా సేవలందించిన జె.ఓదెలు, టి.సత్తమ్మ, పి.లక్ష్మీలు మంగళవారం పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన హోంగార్డులకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ మంగళవారం పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, మల్లేశం, సంపత్ తదితరులున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ సహకారంతో రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో మాజీ గవర్నర్ లయన్ డాక్టర్ విజయ జన్మదినాన్ని పురస్కరించుకొని బండి రాము ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కంటి వైద్య పరీక్షలతోపాటు షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి ఆపరేషన్లు అవసరమున్న వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వారికి ఉచితంగా ఆపరేషన్లు చేసి తిరిగి తీసుకు రావడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సెక్రటరీ వి.ఎల్లప్ప, జోన్ చైర్మెన్ కె.రాజేందర్, సీనియర్ లయన్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, పోకల ఆంజనేయులు, రేకుర్తి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:




జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ముగ్గురు విద్యార్థులు సత్తా చాటి రజక పథకం సాధించారు. డిసెంబర్ లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్స్, యూత్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు నిఖిల్, శ్రీయాన్ వర్షిత్, వర్షిత్ రజత పతకం సాధించి వారి సత్తా చాటారు. పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పథకాలు సాధించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిపై స్పందించి సర్వే చేసిన అధికారులు

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 492, 506,510 అక్రమనకు గురైందని మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోషిక రాజేశం సోమవారం ప్రజావాణిలో అర్ధనగ్న ప్రదర్శన చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన అధికారులు మంగళవారం మడక గ్రామంలోని అక్రమనకు గురైన సంబంధిత భూమిని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి యాకన్న, డి ఐ గణపతి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ ఎస్సారెస్పీ ఏఈ శివరాజు, సర్వేయర్ లలిత, జూనియర్ అసిస్టెంట్ అనిల్ ఏఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు

## క్షయ రహిత సమాజానికి భాగస్వామ్యం అవసరం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నప్రసన్న కుమారి అన్నారు. రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భోజన్నపేట గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ 100 రోజుల కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ వైద్య శిబిరంలో పెద్దపల్లి టిబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి, ఎంఎల్‌హెచ్ పి.డాక్టర్ శ్రీహర్ష, హెచ్ఈఓ సాంబయ్య, ఎఎన్ఎంకె సరోజ, ఆశ లక్ష్మి, గ్రామస్తులున్నారు.



## సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులవుతారు

కార్మిక శాఖ అధికారి రఫీ

**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులు అవుతారని కరీంనగర్ కార్మిక శాఖ అధికారి ఎండి రఫీ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు సమయాన్ని వృధా చేయవద్దని గడిచిన కాలం తిరిగి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు విద్యార్థులు ప్రాథమిక దశలోనే విద్యపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి సాధించాలని పట్టుదలతో ముందడుగు వేయాలని అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించి కార్పొరేటుకు



దీటుగా విద్యను అభ్యసిస్తున్న అక్షయ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థుల ప్రతిభ చూసి ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ మేరకు ఇందిరమ్మ కాలనీలో ఎన్ఆర్ఈజీ ఎస్ పథకం కింద పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ , బొమ్మరవేణి తిరుపతి మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు మాజీ సర్పంచులు కాడ శంకర్ కోల రమేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఏఎంసివైస్



చైర్మన్ పిండి సత్యం రెడ్డి , పంజాల శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్లు బాబు, శేఖర్, ఎల్లమ్మల కృష్ణ , మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పిహెచ్ సి నిఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

మల్యాల, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోజువారి పేషెంట్లు , అందిస్తున్న సేవలను మెడికల్ ఆఫీసర్ మోనిక ను అడిగి తెలుసుకున్నారు, ఈ మధ్య వస్తున్న జ్వర పీడితుల పట్ల రక్త నమూనాల సేకరణ ద్వారా నే వారికి సరైన వైద్యాన్ని అందించగలమని, ఇందుకోసం ఇక్కడ ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు రోగుల వద్ద సేకరిస్తున్న రక్త నమూనాలు అందిస్తున్న సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, కాగా,రక్తం నమూనాల సేకరణ వల్లనే జ్వరానికి సంబంధించిన రోగులను డెంగ్యూ ,చికెన్ గునియా, ఇతర వైరల్ రోగాలను నిర్ధారించేందుకు గాను ఈ రక్త నమూనా పరీక్షలు చేయాల్సి ఉంటుందని



ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పలువురు పేషెంట్లను పరీక్షలు చేసి వారికి సరైన సూచనలు అందజేశారు

## ఎమ్మెల్యే పట్ల నిలువెత్తు అభిమానాన్ని చాటుకున్న నాయకుడు

మల్యాల, ప్రభాతవార్త







మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కంచర్ల లక్ష్మణాచారి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్ల తనకున్న అపారమైన అభిమానాన్ని తన పొలంలో నారుతో నాటి నిరూపించుకున్నాడు, మండల కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గతంలో కొనసాగిన లక్ష్మాచారి ఎమ్మెల్యే సత్యం పట్ల అపారమైన అభిమానాన్ని చూపుతూ మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన సొంత పార్టీగా ఆదరించి ఎమ్మెల్యే సత్యం గెలుపు కోసం కృషి చేశాడు, కాగా సత్యం ఎమ్మెల్యేగా గెలుపొందడం తో లక్షణాచారి అభిమానం , సంతోషాన్ని తన పొలంలో వేసిన నారుతో సత్యం పేరు నాటి తన అభిమానాన్ని మరోసారి రుజువు చేసుకున్నారు

## రాంనగర్ ఓడ బలిజ సేవా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 31(ప్రభాతవార్త).



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో "ఓడ బలిజ సేవా సంఘం" రాంనగర్ గ్రామ కమిటీ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గార శ్రీను, ఉపాధ్యక్షులు బద్ది రామారావు, గౌరవ అధ్యక్షులు గగ్గూరి మొలిస్, కార్యదర్శి గారపు రాంబాబు, కోశాధికారి గార శశి కుమార్, ముఖ్య సలహాదారి బొల్లె పెద్దన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది మహేందర్, గౌరవ ప్రధాన ముఖ్య సలహాదారి బొల్లె గాలిబు, కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, గార లచ్చన్న, గగ్గూరి నరసింహారావు, అల్లి స్వామి, గార కృష్ణ, గార చిట్టిబాబు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గార శ్రీను మాట్లా డుతూ, సంఘ నాయకులు సభ్యులు నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల సంఘ అభివృథికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలోకుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## మీనాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంభోజి శేఖర్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మానవ జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు మన దినచర్య క్యాలెండర్ ప్రకారము కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా మీనాక్షి ఆస్పత్రి యాజమాన్యానికి వైద్యులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సదానందం ఎడ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు 2024 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2025 ఆంగ్లమాల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆయన చొప్పదండి నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కాంక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను అందుబాటులో ఉండి తక్షణమే స్పందిస్తానని తెలిపారు అధికారులు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి వారి సేవలను అందిస్తారని తెలిపారు 2025 నూతన సంవత్సరం అందరి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని కాంక్షించారు

## 100 మీటర్ల రన్నింగ్ లో ఎస్కే రేష్మ ఎంపిక

ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :

అండర్ 19 బాలికల విభాగంలో వెంకటాపూర్ మైనారిటీ కళాశాల విద్యార్థిని ఎస్కే రేష్మ ఎంపికైంది. అక్టోబర్ 25 నుండి 28న హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా శ్రీ అథ్లెటిక్స్ అండర్ 19 లో ఆమె ఎంపిక కావడం అభినందనీయం ఈనెల 30 31న జింఖానా గ్రౌండ్, హైదరాబాదులో నిర్వహించిన తృతీయ స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ వందన మరియు పిడిటి నవ్య కళాశాల బృందం రేష్మను అవినందించారు.

# న్యాయవాది అక్రమ అరెస్టుకు నిరసనగా విధుల బహిష్కరణ

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



సిరిసిల్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న బిట్ల విష్ణు అనే న్యాయవాదిని అక్రమ అరెస్టు చేయడానికి నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈ మధ్య న్యాయవాదులను అక్రమంగా అరెస్ట్ చేయడం, ఇబ్బందులకు గురిచేయడం పరిపాటిగా మారిపోయిందని, అక్రమ అరెస్టు చేసిన న్యాయవాదిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కార్యదర్శి రజినీకాంత్, నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్, పురుషోత్తం, విద్యాసాగర్ రావు, గోపి కృష్ణా, కిషోర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, మనోహర్, పెంట రాజు, జనార్దన్, బొజ్జ మహేందర్, గంగరాజు, అభిలాష్, నవీన్, మహేష్, అజయ్, నాగేందర్, మహిళా న్యాయవాదులు సంగీత, సుజాత, అన్నపూర్ణ, పద్మ, పావని తదతరులు ఉన్నారు.

# పేద వర్గాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేద వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కొనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి వ్యవసాయ కూలీ పనులు చేస్తూ ఉండగా, ఒడ్డు మీది నుంచి జారీ పడగా మెడ కింద బాగాన 4 ఎముకలు విరిగాయని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత ్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా అత్యవసర చికిత్స నిమిత్తం 2.50లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వేములవాడ నియోజక వర్గంలో దాదాపు రెండు కోట్ల రూపాయలకు పైగా ఎల్ఓసిలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాటించిన నియోజక వర్గంలో ఒక్క ఎల్ఓసి ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు ఏం ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల భాస్కర్, బొమ్మెన భాస్కర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అప్పల నాగభూషణం, వెంగళ వెంకటేవం, నాయిని ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుర్ర రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు మేకల స్వామి, కొమ్ము చంద్రయ్య, కొమ్ము మల్లయ్య, ముధం వెంకటేశం, సుర ప్రశాంత్, కొమ్ము నర్సయ్య, మండల, జిల్లా నాయకులున్నారు.

# బీజేపీ పట్టణ అధ్యక్షుడి పదవికి పిన్నిటి హన్మండ్లు నామినేషన్ దాఖలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడి పదవికి పిన్నింటి హన్మండ్లు మంగళవారం నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థ గత ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పిన్నింటి హన్మండ్లు దరఖాస్తును వేములవాడ పట్టణ బిజెపి కార్యాయంలో రిటర్నింగ్ అధికారికి బీజేపీ నాయకుల సమక్షంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో రేగుల సంతోష్ బాబు, రేగుల రాజ్ కుమార్, నమల శేఖర్, బిజెపి కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మరిమడ్ల ఇఎంఆర్ఎస్ హాస్టల్‌లో విద్యార్థులకు మంగళవారం డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధ పడుతున్న పిల్లలకు మందులు అందజేశారు. హ్యాండ్ వాషింగ్ టెక్నిక్స్, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, సూపర్ వైజర్ రషీద్, హాస్టల్ హెల్త్ అసిస్టెంట్ గణేష్ తదితరులున్నారు.

# మంత్రి వెంకట్ రెడ్డిని నిధుల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నీ వారి నివాసం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో రహదారులు,బ్రిడ్జి ల నిర్మాణం కోసం 44 కోట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.గోవింద్ పల్లి బ్రిడ్జి,నరసింగాపూర్ బ్రిడ్జి,హనుమాజీ పెట్ ,లచ్చక్క పెట్,సంఘం పల్లి బ్రిడ్జి లు మరియు ఇతర రహదారులు నిర్మాణం కోసం 44 కోట్ల నిధుల మంజూరుకు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చే బడ్జెట్ లో ప్రతిపాధనలు ప్రవేశపెట్టి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.

# వేములవాడ వార్త



# రాజన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం 26 రోజుల ఆదాయం రూ. 1 కోటి 27 లక్షల 46 వేల 977 రూపాయలు అని ఆలయ కార్యనిర్వహణ అధికారి వినోద్ రెడ్డి తెలిపారు. ఇందులో రూ. 1,27,46,977 నగదు అని, బంగారం 395 గ్రాములు, వెండి 8 కిలోల 100 గ్రాములు అని పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు నందు ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. కాగా శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరాచౌక్ నుండి ఒడ్డెర కాలనీ వరకు 28 లక్షల రూపాయలతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులకు ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో భాగంగా రుద్రంగిలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి 1 కోటి 89 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. రుద్రంగిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఏటీసీ సెంటర్ మంజూరు చేశారన్నారు. అనంతరం కోట్ల రూపాయలతో రుద్రంగి మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు కొమురె శంకర్, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, మోహన్ రెడ్డి, దాసరి గంగారాజం, అభిలాష్, యాదయ్య, నర్స రెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్, మహేష్, శ్రీనివాస్ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- గొలుసు కట్టు మల్టీలెవల్ మార్కెటింగ్ పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

వేములవాడ, ప్రభాతవార్త.

మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సులువుగా డబ్బు సంపాదించాలని ఆశ పడి మోసపోవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు సూచించారు. ఎస్ఎస్ఎకో మోటార్స్ అనే పేరుతో కట్టు మల్టీలెవల్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వేములవాడ పట్టణ పరిధిలోని షాభాష్ పల్లి ఆర్ఆర్ కాలనీకి చెందిన పండుగ నరేష్ కుమార్ అనే వ్యక్తి నాంపల్లికి చెందిన రేగుల బలరాం మాయ మాటలు నమ్మి ఎస్ఎస్ఎకో మోటార్స్ మెనేజ్మెంట్ వారు ప్రవేశ పెట్టిన గొలుసు కట్టు పద్ధతి ద్వారా ఎలక్ట్రిక్ బైక్ కొనుకున్నాడని, ఇందుకు 21వేల రూపాయలు కట్టి ఈ స్కీమ్‌లో జాయిన్ అయ్యాడని తెలిపారు. కానీ మరలా అతను మరో ముగ్గురిని ఈ స్కీములో జాయిన్ చేస్తేనే అతనికి ఎలక్ట్రిక్ బైక్ ఇస్తారని చెప్పడంతో అతడు మిగతా ముగ్గురిని జాయిన్ చేయించలేక తన డబ్బులు తిరిగి పొందలేక మోసపోయాడని తెలిపారు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు రేగుల బలరాం, ఎస్ఎస్ఎకో మోటార్స్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రేగుల బలరాంను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా చేసే చట్ట వ్యతిరేకమైనటువంటి గొలుసు కట్టు స్కీమ్స్ నిషేధించడం జరిగిందని, ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కేసులు పెట్టడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా ఎస్ఎస్ఎకో మోటార్స్ యాజమాన్యం ద్వారా మోసపోయిన వారు ఎవరైనా ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు.

# ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దు

**- డిఆర్‌డిఓ, ముత్తారం స్పెషల్ ఆఫీసర్ కాళిందిని**
**- ఉద్యోగులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీల్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం డిఆర్‌డిఓ, ముత్తారం స్పెషల్ ఆఫీసర్ కాళిందిని సూచించారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల్లో గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, నిత్యం గ్రామాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా లాంటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో పెంచుతున్న మొక్కల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ ఎస్.గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన సివిల్ విభాగం డివైఎస్ఇ ఎన్.రామకృష్ణ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, తోపాటు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.రామకృష్ణ సింగరేణి సంస్థలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వొటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, అధికారులు కె.చంద్ర శేఖర్, రాజారెడ్డి, జనార్దన రెడ్డి, బి.సుదర్శనం, కె.ఐలయ్య, ఇ.నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, ఉదయ్ హరిజన్, ఆర్.రాజేశ్వరి తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్జీ త్రీ జిఎం సుధాకర్‌రావుకు కృతజ్ఞతలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి సంబంధించిన గత కొంతకాలంగా ఐమాక్స్ లైట్స్ వెలగకపోవడం మూలన నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,ఎరుకల ఓదెలు, ఎండి చాంద్ తదితరులు ఆర్ జి త్రీ జిఎం ను రిక్వెస్ట్ చేయగా స్పందించిన జిఎం నాగేపల్లి గ్రామానికి 20 విద్యుత్ లైట్లు, ఎస్కార్ట్ వెహికల్ ని సమకూర్చి నందుకు జిఎం కు,ఎస్ ఓ టు జిఎం రఘుపతి లకు నాగేపల్లి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తీగల సదయ్య,మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్, వేగొలపు సంతోష్ పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ.1.27కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 26 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి 27లక్షల 46వేల 977 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వినోద్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో హుండీ లెక్కింపు చేపట్టారు. ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా నడుమ హుండీ లెక్కింపు కొనసాగింది. నగదు రూపంలో రూ.1కోటి 27లక్షల 46వేల 977 రూపాయల ఆదాయం రాగా, 395 గ్రాముల బంగారం, 8కిలోల 100 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

**- రైతు నాయకుడు తీర్థాల కొమురయ్య**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామం శివారులోని గుట్టలకు పట్టాలు చేసిన తహశీల్దార్ పుష్పలతపై చర్యలు తీసుకోవాలని రైతు నాయకుడు, ఖమ్మం పల్లి గ్రామస్తులు తీర్థాల కొమురయ్య డిమాండ్ చేశారు. ముత్తారం తహశీల్దార్‌గా గతంలో పని చేసిన పుష్పలత గుట్టలు, పరుపు బండల భూములకు పట్టాలు చేశారని ఆరోపించారు. తన భూమిని పట్టా చేయాలని కోరగా డబ్బులు తీసుకొని, పట్టా చేయకుండా నా భూమిని మరో వ్యక్తి వద్ద డబ్బులు దండుకొని అక్రమంగా పట్టా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తహశీల్దార్‌పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దు

**- డిఆర్‌డిఓ, ముత్తారం స్పెషల్ ఆఫీసర్ కాళిందిని**
**- పారుపల్లి గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేకాధికారిని**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని డిఆర్‌డిఓ, ముత్తారం స్పెషల్ ఆఫీసర్ కాళిందిని నర్సరీ నిర్వహకులకు సూచించారు. ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కలను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. మొక్కల పెంపకం విషయంలో తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ ఎస్.గోవర్ధన్ తదితరులున్నారు.

## బౌద్ధస్థూపంను సందర్శించిన విదేశి పరిశోధకులు

నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

నేలకొండపల్లి సమీపం లో గల బౌద్ధమహా స్థూపాన్ని మంగళవారం విదేశీ బౌద్ధ పరిశోధకులు సందర్శించారు. బౌద్ధస్థూపం చుట్టూ వారు తిరిగారు. పరిసరాలను పరిశీలించారు. దక్షిణ భారత దేశం లోనే అతిపెద్దది అయిన బౌద్ధస్టుపాన్ని వారు చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారని పురావస్తు పరిశోధకుడు, బుద్ధవనం కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. తెలంగాణ బౌద్ధ స్థావరాల అధ్యయనంలో భాగంగా న్యూజిలాండ్ కు చెందిన ప్రొ.సారా, ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ. జాఫ్రి షా సందర్శించారని చెప్పారు. వారికి శివనాగిరెడ్డి చారిత్రక ప్రాధాన్యతను వివరించి చెప్పారు.

మంథని వార్త

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర దేవాదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందిన మంథనికి చెందిన బెజ్జాల రవి కిరణ్ మంథని ఎండోమెంట్ మేనేజర్ రాజ్ కుమార్ స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయ ఆవరణలో మంగళవారం సన్మానించారు. విధి నిర్వహణలో రవికిరణ్ పై అధికారులు, సహో ద్యోగులు, భక్తులతో సమన్వయంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రవి కిరణ్ మాట్లాడుతూ పైఅధికారులు, తన తోటి ఉద్యోగులు, భక్తులు అందరూ తన నిర్వహణలో సహకరించిన మూలంగానే తాను సమర్థవంతంగా పనిచేయగలిగేనని, ఇందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయునికి డాక్టరేట్ అవార్డు పురస్కారం

మంథనిరూరల్ ప్రభాతవార్త:





మంథని మండలం కాకర్లపల్లి పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగ పనిచేస్తున్న కోట లక్ష్మణ్ ఉపాధ్యాయ వృత్తిలో 20 సంవత్సరాలు చేసిన సేవకు గుర్తింపుగా తెలుగు భాషలో, సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి చేయూతగా డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డిఐయు అమెరికా వారు హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో మంగళవారం డాక్టరేట్ పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కె శిరీష,రెడ్డి, హెచ్ శ్రీధర్, సినిమా డైరెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాకర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి, కార్యదర్శి జ్యోత్స్న రాణి, మాదరబోయిన కిషన్,బూడిద గణేష్, గ్రామస్థుల ఉపాధ్యాయునికీ డాక్టరేట్ అవార్డు పురస్కారం రావడం పట్లసంతోషం వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వ్యాపారస్తులు కోలేటి అంజన్న, కోలేటి వేణు ల తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్ సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్,పీవీరావు, నాయకులు సందేవేన కుమార్,తన్నీరు ప్రదీప్, కోలేటి సురేష్, విద్యుత్తు లైన్ మెన్ కలవేన సదానందం పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కి దొంగ మల్లన్న చిత్ర పటం అందజేసిన కమిటీ సభ్యులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావలసిన భద్రతపరమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణం లో జాతర జరుగుటకు సహకరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ నుండి 29 తేదీ వరకు జరిగిన జాతర ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారన్నారు. జాతర ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు,భక్తులకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి బందోబస్తు ఏర్పాట్లు చేసిన డిఎస్పీ రఘు చందర్ ,ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర సతీష్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు రానున్న రోజుల్లో ప్రతి పండుగలు ప్రశాంతంగా జరుపుకోనుటకు భద్రత పరమైన ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్ ,ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి ,ఎస్ఐలు చిర సతీష్, ఉమాసాగర్, మాడ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, ఆలయ అర్చకులు రాజేందర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలలో నూతన సంవత్సర వేడుకలు

గొల్లపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లలతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు చిల్వకోడురులో అంగన్వాడి టీచర్లు పిల్లలచే కేక్ కట్ చేపించి పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి టీచర్లు కందుకూరి విజయలక్ష్మి,ఎల్లెంకి మమత, చెన్నాడి హరిప్రియ,కనుకట్ల ,బోజనపు అనంతలక్ష్మి,జనువ జమున, ఆయాలు జి లక్ష్మి హంస,తిరుమల, నర్సమ్మ,రజిత లు పాల్గొన్నారు

## తల్లి పేరు మీద ఒక చెట్టు నాటే కార్యక్రమం

బుగ్గారం ప్రభాతవార్త 31 డిసెంబర్ :



బుగ్గారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు నెహ్రూ యువ కేంద్రం మరియు బుగ్గారం శివాజీ యువసేన ఆధ్వర్యంలోపర్యావరణాన్ని రక్షించాలి అనే నినాదాలు చేస్తూ అమ్మ మనల్ని జీవితాంతం ఎలా రక్షిస్తుందో అలాగే ఈ పచ్చని చెట్టు పర్యావరణాన్ని మన జీవితాన్ని జీవితాంతం రక్షిస్తుందని బుగ్గారం ప్రధాన కుండలి వద్ద చెట్లు నారడం జరిగింది, ఈ కార్యక్రమంలో సుంకం ప్రశాంత్, అక్కల రమణ, సాన కిరణ్, ఏలేశ్వరం సాయి, కొడిమాల వినయ్, రాయిళ్ల వంశీ, సుంకం అజయ్,కూతురు నాగరాజు, సుంకం నవీన్, సుంకం విగ్నేష్,తిరుపతి,కప్పల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలకై యువత ఆసక్తి

పెగడపల్లి ,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకునేందుకు యువతి యువకులు ఆసక్తి చూపుతున్నారు. పెగడపల్లి మండలంలో కేంద్రంలో ఉన్న బేకరీలో, బిర్యానీ దుకాణాల్లో ఆఫర్ ప్రకటించడంతో కేకులు, బిర్యాని కొనుగోలుకై యువత ఇష్టపడుతున్నారు. బేకరీలో కేకుల కొనుగోలుపై యువత యువతి సందడి చేస్తున్నారు. 2024 సంవత్సరం గడిచిపోయి 2025 సంవత్సరంలో అడుగుడుతున్న సందర్భంగా సంతోషంగా నూతన సంవత్సరము ఆహ్వాని స్తున్నట్లు ప్రభాతవార్తతో యువత తెలిపారు. దుకాణదారులు యువతకు ఆఫర్ ప్రకటించి తమ వ్యాపారాన్ని లాభాల బాటలో నడిపేందుకు కృషి చేసుకుంటున్నారు.

## ఘనంగా సుభాష్ బర్త్ డే వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త 31 డిసెంబర్:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు..బుగ్గారం అడ్డరోడ్డు నుండి వాహనాల ర్యాలీతో బుగ్గారం చేరుకోగానే డీజే చప్పుళ్లతో సుభాష్ ను బస్టాండ్ చౌరస్తా వరకు తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కోలాహలంగా బర్త్ డే కేక్ కట్ చేశారు దే అందరికి తినిపించారు. అనంతరం సుభాష్ ను నాయకులు కార్యకర్తలు శాలువాలు, పూలబొకే పూల మాలలతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో సుభాష్ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మొదటగా బుగ్గారం అడ్డరోడ్డు వద్ద నెలకొల్పిన కోటిలింగాల దేవాలయంలో సుభాష్ ప్రత్యేక పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు ఎలగుర్తి లక్ష్మీనారాయణ స్వామి ఆశీర్వదించి స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:



పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం షెడ్యూల్డ్ కులాల కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో మండల అధికారులు పాల్గొని పౌరులకు ,రాజ్యాంగం కల్పించిన హక్కులపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, మండల విద్యాధికారి, రామచంద్రం,ఏపీఎం చంద్రకళ, రెవెన్యూ పరిశీలకులు అన్వేష్ ఎమ్ ఎల్ హెచ్ పి రవీణ షెడ్యూల్ కులాల సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి ఆప్సర్ , అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు ,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈనెల 3న కళాకారుల రథయాత్ర ప్రారంభం

**- రామంచ భరత్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఈనెల 3న ఇల్లందకుంట మండలం కనగర్తి నుండి కళాకారుల రథయాత్ర ప్రారంభం అవుతుందని మాదిగ కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ డివిజన్ ముఖ్య కళా నాయకుల సన్నాహక సమావేశం పట్టణంలోని బిఆర్ఆర్ గార్డెన్ లో మండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ, మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్నల నేతృత్వంలో ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈనెల 3న ఇల్లందకుంట మండలం కనగర్తి నుండి కళాకారుల రథయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ పోరాడుతున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో కళాకారుల పాత్ర ఉందని అన్నారు. మొట్ట మొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని అన్నారు. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 3 వరకు వెయ్యి గొంతుల లక్ష డప్పులు కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బండ శ్రీనివాస్, ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, వేల్పుల రత్నం, శ్రీపతి వేణు, మిడిదొడ్డి శ్రీనివాస్, రామ్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బొంకూర్ లో మాల మటోళ్ల సభాగవతం నాటిక ప్రదర్శన

గొల్లపల్లి ప్రభాతవార్త :



అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్నారు వెల్గటూర్ మండలం శానబండ గ్రామానికి చెందిన మాల మటోళ్ల కళాకారులు. గొల్లపల్లి మండలంలోని బొంకూర్ లో గత రెండు రోజులుగా నిర్వహించిన మాల మట్టోల్ల కళాకారులు మొదటి రోజున కాంతామతి నాటిక యక్షగానం ప్రదర్శించారు. రెండవ రోజు గరుడాచలం చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి ల భాగవతం నాటక ప్రదర్శించారు. నాటిక ప్రదర్శనలో వివిధ ఆడవేషం,వివిధ వేషాధారణలతో కళాకారులు అలరించారు.ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు బిట్టుకు రాజనర్సయ్య మాట్లాడుతూ కలలు పూర్వీకుల నుండి సంప్రదాయంగా నిర్వహిస్తున్నామని కళలను కాపాడుకుంటున్నామని అన్నారు. ఈ యొక్క నాటిక ప్రదర్శనను తిలకించటానికి గ్రామంలోని ప్రజలు తరలి వచ్చి వీక్షించారు. ప్రాచీన కళలను బ్రతికిస్తూ కలలకు జీవం పోస్తున్న కళాకారులను గుర్తించాలని సూరమల్ల సతీష్ అన్నారు కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండలం శానబాండ గ్రామానికి చెందిన కళాకారుల బృందం బిట్టుకు రాజ నర్సయ్య, బిట్టుకు లక్ష్మీనారాయణ, బిట్టుకు శ్రీనివాస్, బిట్టుకు రామస్వామి, మార శేఖర్ , విజ్జగిరి నరసయ్య ,రేను విష్ణు ,రేను రాయలింగు,మాల సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉద్యోగవిరమణ పొందిన ఏఐటీయూసీ నేత వీర య్య

కారేపల్లి డిసెంబర్, 31, ప్రభాతవార్త:

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్ నందు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన యూనియన్ నేత ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్యను మైన్స్ డీజీఎం జయరాజు పూలమాలతో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మాదారం డెవలప్మెంట్ మై నందు 1991 అక్టోబర్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కొల్లి వీరయ్య 33 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అధికారుల మన్ననలన చూరగొనడంతోపాటు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో యూనియన్ పరంగా సఫలీకృతుడయ్యాడు.

# ఆదమరిస్తే....అంతే సంగతులు

**- కలెక్టరేట్ జంక్షన్ వద్ద ప్రమాదకరం**

**- ఇప్పటికే ప్రమాదాల బారిన పడ్డ వాహనదారులు**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రతినిత్యం రద్దీగా ఉండే జంక్షన్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టరేట్‌కు అతి సమీపంలో జంక్షన్ దగ్గర వంతెనల మధ్య నుంచి వాహనదారులు కింద పడిపోయి గాయాలతో బయడ పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ దగ్గర రగుడు జంక్షన్ వంతెనల మధ్య రక్షణ గోడ లేకుండ ప్రమాదకరంగా ఉన్నప్పటికి సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ జంక్షన్ నుంచే వాహనాల రాకపోకలు ప్రతిరోజు జరుగుతుంటాయి. ఇక్కడ ఉన్న వంతెనపై పోలీసుల బారికేడ్లు తప్ప రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు సంబవిస్తున్నాయి. ఈ జంక్షన్ రహదారులపై నిత్యం వేలాది వాహనాలు వెళుతూ వస్తుంటాయి. ప్రధానంగా రాత్రి సమయంలో అక్కడ బారికేడ్లు గమనించపోవడంతో వంతెన పైనుంచి కిందపడి చాలమంది వాహనదారులు తీవ్రంగా గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ జంక్షన్ నుంచే జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాదికారులు వెళుతున్న తాత్కలికంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు తప్ప పటిష్టమైన రక్షణ గోడను ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలను నడిపినా ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జంక్షన్ వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ప్రభాతవార్త, బీర్పూర్:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ని పలు వద్ద కేంద్రాలను మంగళవారం రోజు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీలత మండల కేంద్రంలో బీర్పూర్, నర్సింహులపల్లి, ఐకెపి సెంటర్లను తుంగూర్ పి పి సి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు తొందరగా చేపట్టాలని వీలైనంత తొందరగా కొనుగోలు కేంద్రాలను పూర్తి చేయాలని సిబ్బందిని అధికారులను ఆదేశించరు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేంద్రకుమార్, బీర్పూర్ ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ రాహుల్, ఏవో రాజకుమార్, ఏ ఈ ఓ వినోద్, మహిళా సంఘాల సీసీలు రమేష్, పుష్పలత మాజీ సర్పంచ్ గుడిసె జితేందర్, సెంటర్ నిర్వాహకులు పిఏసిఎస్ బీర్పూర్ సెక్రెటరీ తిరుపతి సెంటర్ ఇన్చార్జి మహేష్ మరియు తదితరులు లు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానించిన సిపి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ఎస్ఐ టి.లక్ష్మణ్, ఎస్ఐలు ఎస్.కె.అక్బర్ పాషా, ఎ.రాములు, ఎఎస్ఐలు షఫీ ఉల్లాఖాన్, వి.రవీందర్‌లు ఉద్యోగ విరమణ పొందారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరై పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండటానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు అండగా ఉంటామని, ఎటువంటి అవసరమున్న కమిషనరేట్ పోలీస్ వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్ సుందర్ రావు, ఎఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సూపరింటెండెంట్స్ ఇంద్రసేనా రెడ్డి, మనోజ్‌కుమార్, సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట్ల పోచలింగం, స్వామి, పదవీ విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## మహిళలకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

**- పీ.హెచ్.సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి - కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** మహిళలందరికీ ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్యపరీక్షలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మానకొండూర్, శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ ద్వారా పరీక్షలు చేయించుకుంటున్న వారి వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్ ల్యాబ్, వార్డులను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పరీక్షల వేగం పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తి చేయాలని, ఆరు నెలలు దాటిన వారికి మరో దఫా పరీక్షలు ప్రారంభించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నందున ఇన్ పేషెంట్ సంఖ్య పెంచాలని తద్వారా ప్రధాన ఆసుపత్రికి రోగుల తాకిడిని తగ్గించాలని ఆదేశించారు. పీహెచ్సీలలో టీవీలు, సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని, రోగుల ఫోన్ నెంబర్లు విధిగా నమోదు చేసి వారికి ఆరోగ్య సమాచారం ఇవ్వాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెడికల్ ఆఫీసర్లు శ్రవణ్ కుమార్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి జిల్లా : అంతర్గాం, రామగుండం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి ప్రతినిధి, పాలకుర్తి, పెద్దపల్లి ఆర్సీ, కమాన్పూర్.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# సమగ్ర శిక్షా ఉద్యోగులు 22వ రోజు రోడ్లు ఊడ్చుతూ నిరసన

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 31*

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగాని రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన చర్చలు నిరాశను మిగిల్చాయాని , రెగ్యులర్ చేస్తూ జీవో ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు గా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్య తేజ హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి,మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత,



కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండునాయక్,జానయ్యా,చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ,నా పిల్లలను చావనివ్వండి

### ...టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రెండవ భార్య వసంత



*నల్లగొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:*

నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్ఐగా పని చేస్తున్న జల మహేందర్‌ను తాను రెండవ వివాహం చేసుకున్న విషయం ఆయన మొదటి భార్య జ్యోతితో పాటు వారి కుటుంబ సభ్యులకు సైతం తెలుసని ఎస్ఐ మహేందర్ రెడ్డి రెండవ భార్య జాల వసంత తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో తన పిల్లలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.తాను మొదటగా వివాహం చేసుకున్నానని, వివాహమైన ఏడేళ్ల తరువాత తన భర్తతో కొన్ని కారణాల వల్ల విడాకులు తీసుకున్నానని ఆమె తెలిపారు.అనంతరం పరిచయమైన ఎస్ఐ మహేందర్‌ను ఇష్టపడి 2014 ఎప్రిల్ 12 వ తేదీన శ్రీశైలంలో ప్రేమ వివాహం చేసుకున్నామని, వివాహం చేసుకున్న కొద్ది రోజుల తరువాత విషయం ఆయన మొదటి భార్య జ్యోతితోపాటు వారి కుటుంబ సభ్యులకు సైతం తెలుసన్నారు.ఈ విషయంపై మొదట గొడవ జరిగినా ,ఆ తరువాత ఆమెకు పిల్లలు లేకపోవడంతో ఈ వివాహాన్ని అంగీకరిచంఇ ,వేరువేరుగా ఉండేందుకు ఒప్పుకున్నారని చెప్పారు.కాగా తనకు పెద్ద పాప పుట్టిన ఆరేళ్ల తరువాత జ్యోతికి ఐవిఎఫ్ ద్వారా పిల్లలు పుట్టారని,ఆమెకు పిల్లలు పుట్టిన తరువాత తనను దూరం పెట్టాలని పలుమార్లు ఇబ్బంది పెట్టారని,జ్యోతితోపాటు ఆమె కుటుంబ సభ్యులు తనను మానసికంగా చాలా ఇబ్బందులకు గురి చేశారని వసంత ఆరోపించారు.2016లో ఎస్ఐగా మహేందర్ సైబరాబాద్ కమీషనరేట్‌లో పని చేస్తున్న సమయంలో జ్యోతి అప్పుడు కమీషనర్‌కు ఫిర్యాదు చేయగా, క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేయగా, ఆరు నెలలు విధులకు దూరంగా ఉన్నారని అన్నారు.అనంతరం పోలీసు అధికారులతోపాటు పెద్దమనుషుల సమక్షంలో కూడా పలుమార్లు మాట్లాడుకుందామని చెప్పారన్నారు.ప్రస్తుతం తన కూతురుకు 12 సంవత్సరాలు,బాబుకు ఏడేళ్లు ఉన్నాయన్నారు. కావాలనే తనను ,తన పిల్లలను చిత్రహింసలకు గురి చేస్తున్నారని,ఈ వేధింపులు భరించడం తమవల్ల కావడంలేదని,నన్ను నా పిల్లలను చావనివ్వండని ఆవేధన వ్యక్తం చేశారు.నా పిల్లలకు అవసరమైతే డిఎన్ఏ టెస్ట్ చేయించండి...పిల్లలు మహేందర్‌కు పుట్టలేదంటే వెంటనే వెళ్లిపోతానని స్పష్టం చేశారు.

# భక్తజన సంద్రంగా చెర్వుగట్టు

### ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు

### స్వామి అమ్మవార్లకు లక్షపుష్పార్చన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 3l ప్రభాతవార్త** ప్రజల ఆరోగ్య మానసిక రుగ్మతలను తర్చుతూ వారి కోరికలను నెరవేర్చే భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అమావాస్య సందర్భంగా భక్తులతో పోటెత్తింది.మంగళవారం అమావాస సందర్భగంఆ తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో గట్టు ప్రాంతమంతా జనసంద్రాన్ని తలపించింది.తెల్లవారుఝామునుండే స్వామి వారిని దర్శించడానికి భక్తులు బారులు తీరారు.సుప్రభాత, మూలవిరాట్ అభిషేక ములు, సామూహిక అభిషేకములు ఇత్యాది కార్యక్రమాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామి అమ్మవార్లను పూజించారు.సాయంకాలం ప్రదోష పూజ అనంతరం భక్తుల పంచాక్షరీ నామ స్మరణల మధ్య ఆలయ మహా మండపం లో ఉత్స వమూర్తులకు లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఘాట్‌రోడ్డు, మెట్ల మార్గం అన్ని నిండిపోయాయి.చిలిని సైతం లెక్కచేకుండా స్వామి వారి సన్నిధిలో నిద్రిస్తే అన్ని సమస్యలు తీరుతాయని నమ్మే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీకి తగినట్లుగా ఏర్పాటు చేస్తున్నారు ఆలయ అధికారులు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహణాధికారి నవీన్, ఆలయ ప్రధానార్చకులు పోతుటపాటి రామ లింగేశ్వర శర్మ, అర్చక బృందం, ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# పూలే జాతీయ సేవా పురస్కారం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

గ్రామాల్లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆరోగ్య సమస్యలకు సకైన పరాష్కారాలు చేపడంతో పాటు ఉచిత ఔషధాలు, సమస్యలను ఎదుర్కొనే మానసిక ధైర్యాన్ని కల్పించి తన విధులపట్ల ఎంతో నిబద్ధతతో పని చేసిన నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాజ ఆరోగ్య నిర్వాహకునిగా సేవలందించిన బడుగు శ్రీరాములుకు నార్కట్‌పల్లికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పూలే జాతీయ సేవా పురస్కారాన్ని అందజేశారు.మంగళవారం ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో తమ విధులనుండి పదవీ విరమణ పొందిన శ్రీరాములును సంస్థ వ్యవస్థాపకులు డా॥టి.జి.లింగం గౌడ్ , ఈసి సభ్యులు షణ్ముఖచారి, బండారు రాజ్యలక్ష్మి, జక్కల రాజశేఖర్, నాగచారిలు కలిసి శాలువాలతో సన్మానం చేసి పురస్కారాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా ఇంతే హుషారుతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, ఆపదలో ఉన్న వారికి సేవలందించాలని కోరుకున్నారు.



# అనుమానంతోనే హత్యాయత్నం

- పట్టపగలు అందరూ చూస్తుండగానే ఘటన
- కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నిందితుడు
- ఐదు గంటల్లోనే నిందితున్ని పట్టుకున్న పోలీసులు
- అరెస్ట్ వివరాలను వెల్లడించిన గోదావరిఖని ఎసిపి రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.





అనుమానం పేరుతో ఓ వ్యక్తిపై పట్టపగలు అందరూ చూస్తుండగానే హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గోదావరిఖని పట్టణంలో మంగళవారం కలకలం సృష్టించింది. భారపై అనుమానం ఉందని చెప్పి ఆమె మేనమామపై భర్త హత్యయత్నంకు పాల్పడ్డాడు. పక్కా పతకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనలో నిందితున్ని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు చాకచక్యంగా కేవలం ఐదు గంటల్లోనే పట్టుకొని అరెస్ట్ చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గోదావరిఖని వినోభానగర్‌లో నివాసముండే నంది శ్రీనివాస్‌పై కత్తితో దాడి చేసిన మంచిర్యాల జిల్లా బీమారంకు చెందిన గొల్ల శ్రావణ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గొల్ల శ్రావణ్‌కు ఆరు సంవత్సరాల క్రితం గోదావరిఖని వినోభా నగర్‌కు చెందిన కాళ్ల పూజతో ప్రేమ వివాహం జరిగిందని తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారని, గొల్ల శ్రావణ్‌కు ఇతర మహిళతో వివాహేతర సంబంధం ఉందని, భార్య భర్తేల మధ్య గత సంవత్సర కాలంగా గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. తన మేనకోడలు పూజను ఎందుకు కొడుతున్నావని బీమారంకు వెళ్లి మేన మామ నంది శ్రీనివాస్ శ్రావణ్, అతని తల్లిదండ్రులతో మాట్లాడాడని, పద్ధతి మార్చుకోవాలని శ్రావణ్‌కు సూచించాడని తెలిపారు. అయినా తన ప్రవర్తన మార్చుకోకుండా వారం రోజుల క్రితం కూడా శ్రావణ్ పూజనుకొట్టడంతో నంది శ్రీనివాస్, నంది నగేష్, కాళ్ల కిరణ్‌లు బీమారంకు వెళ్లి పూజను గోదావరిఖనికి తీసుకు వచ్చారని తెలిపారు. దీనిపై పగ పెంచుకున్న శ్రవణ్ తన తల్లిదండ్రుల గొల్ల నరేందర్, పద్మ, చిన్నమ్మలు వేద వరలక్ష్మి, పర్శ స్వప్న, అతని అమ్మమ్మ పర్శ బతుకమ్మ కుట్ర పన్ని, వారి ప్రోద్బలంతో ముందస్తుగా పథకం ప్రకారం మంగళవారం గోదావరిఖనిలోని వెంకటేశ్వర ఎలక్ట్రికల్ షాప్‌లో పని చేస్తున్న నంది శ్రీనివాస్ వద్దకు వెళ్లి నీతో మాట్లాడాలని తన బైక్‌పై ఎక్కించుకొని గోదావరిఖని బాలుర జూనియర్ కళాశాల మైదానంలోకి తీసుకు వచ్చాడని తెలిపారు. అప్పటికే శ్రవణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో నంది శ్రీనివాస్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. దాడి చేసిన సమాచారం తెలిసిన వెంటనే గోదావరిఖని వన్‌టౌన పోలీసులు అక్కడికి చేరుకొని శ్రీనివాస్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, నంది శ్రీనివాస్ సోదరుడు నగేష్ ఫిర్యాదు మేరకు నిందితుడు శ్రావణ్, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం గాలించి నిందితుడు తప్పించుకొని బీమారం వైపు తనకు ఇంటికి వెళ్తుండగా చాకచక్యంగా గోదావరిఖని గంగానగర్ బ్రిడ్జీ వద్ద పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, నిందితుడు తాను చేసి తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం తన భార్యపైన తప్పుడు ఆరోపణలు అనుమానిస్తూ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిందితునికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.